మనం
గోదావరి జిల్లాలు

మంగళవారం | 2 | జనవరి | 2018 | పేజీలు : 12

డంపింగ్ యార్డులు తప్పనిసరి

2లో



ఫిర్యాదులు స్వీక... కలెక్టర్



2 లో..

కబేళాల జోరు

అంతరిస్తున్న గోసంపద

కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా న్యూఇయర్ వేడుకలు

సెంటర్‌స్ప్రెడ్‌లో



కొత్త సంవత్సర వేడుకల్లో అపశ్రుతి



2లో

మద్యం మత్తులో యువత

ఒకరు మృతి, నలుగురికి తీవ్రగాయాలు



నూతన సంవత్సర వేడుకలు కొందరి కుటుంబాల్లో ఆనందాన్ని నింపితే, మరికొందరి కుటుంబాల్లో విషాదాన్ని నింపాయి. వేరువేరు ప్రాంతాల్లో మద్యం మత్తులో వాహనాలను ఢీకొని ఒకరు మృతి చెందగా, నలుగురికి తీవ్రగాయాలపాలయ్యారు.

ఏలూరు సిటీ, మనం న్యూస్



అగ్ని ప్రమాదంలో కాలిపోయిన సీతాయమ్మ

కొత్తయేట కొత్త క(న)ష్టం

వృద్ధురాలి శరీరం, ఇల్లు కాలి రూ.లక్ష నష్టం

పడమటి సంధ్యారాగంలో కష్టాల కడలిలో ఒంటరిగా కొట్టుకుపోతున్న ముదిమి వయస్సు మూడుకాళ్ళ అవ్వకు కొత్త యేట కొత్తకష్టం, కొత్త నష్టం వచ్చిపడింది. అందరికీ కొత్తయేడు సంబరాలు, సంతోషాలను తెచ్చిపెడితే ఈ అవ్వకు మాత్రం అగ్ని ప్రమాదాన్ని బహుమతిగా ఇచ్చింది. తొలిజాము వేళ ఆదమరచి నిద్రిస్తున్న అవ్వను, ఆమె ఇంటిని అగ్ని దగ్ధం చేసింది. తృటిలో అవ్వ ఈ ప్రమాదం నుంచి బయట పడింది. కానీ ఇల్లు, ఇంట్లోని సామాగ్రి మొత్తం కాలి బూడిదయ్యి రూ.లక్ష ఆస్థి నష్టం సంభవించింది. అవ్వ మాత్రం నిరాశ్రయురాలై వీధిన పడింది. శంఖవరం, మనం న్యూస్



2లో

కాలిబూడిదయిన ఇల్లు

కబేళాల జోరు

గొల్లప్రోలు, మనం న్యూస్: గొల్లప్రోలు మండల పరిధి చెందుర్తి శివారు ప్రాంతమైన పోలవరం కాల్వగట్టున్న మామిడి తోటలో పలువురు స్థానికులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ పశువధ నిర్వహిస్తున్నారని ఇక్కడ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ పశుమాంస వ్యాపారులకు స్థానిక రాజకీయ నాయకులు అధికారులు అండదండలు తోడయ్యాయి. దీంతో అక్రమార్కులు జిల్లాలో ఉన్న పశుసంత మార్కెట్ల వద్ద దళారులు ద్వారా సంతలో మేలుజాతి గోవులను పాడి పశువులను అధిక ధరలకు కొనుగోలు చేసి చెందుర్తి పరిసరప్రాంతాలలో మూగజీవాల వధ కొనసాగిస్తున్నారని వాపోతున్నారు. ఇది ఇలానే కొనసాగితే రానున్న ముందు తరాల వారికి గో సంపద కనుమరుగైపోతుంది. ప్రపంచ దేశాలలో ఉన్న అంతర జాతీయ మార్కెట్‌లో మన దేశంలో ఉన్న పశుమాంసానికి విపరీతమైన డిమాండ్ ఏర్పడినందున జిల్లాలో పశుమాంస వ్యాపారులు పెందుర్తి గ్రామాన్ని పశువధ కేంద్రంగా పంచుకొని నిరంతరం చెందుర్తి శివారు పరిసర ప్రాంతాలలో వందల కొలది నోరులేని గోవులను వధిస్తున్నారు. దీనిపై ఇటీవల కాలంలో గొల్లప్రోలు ఎస్ఐ శివకృష్ణ అక్రమార్కులపై, పశుమాంసం వ్యాపారులపై ఉక్కుపాదం మోపాలని కోరుతున్నారు. గుట్టుచప్పుడు కాకుండా కోట్ల రూపాయల పశుమాంసం వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిస్తున్నారు. రాను రాను ఈ అక్రమార్కులైన పశుమాంస వ్యాపారులు పేట్రేగి పోతున్నారు. దీనిపై పశుసంపద అంతరించిపోయే ప్రమాదం ఏర్పడుతుంది. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు చెందుర్తి గ్రామంపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం

కాకినాడ, మనం బ్యూరో : జనవరి 2 నుండి 11వ తేదీ వరకు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతీ రోజు గ్రామ పంచాయతీ వార్డు స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా తెలిపారు. జన్మభూమి మండల స్థాయి టీమ్ ఆయా గ్రామ పంచాయతీల్లోను, వార్డుల్లోను పర్యటించి వివిధ పథకాలలో అర్హులైన లబ్దిదారులకు ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని, అలాగే ఫిర్యాదులు, విజ్ఞాపనలు తీసుకుంటారు, అలాగే గతంలో తీసుకున్న అర్జీలు, తీసుకున్న చర్యలు వివరిస్తారన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై చర్చలు నిర్వహిస్తారన్నారు. సమాజ వికాసం, కుటుంబ వికాసం, లక్ష్యాల సాధన, కల్పించిన సౌకర్యాలు, ఆరోగ్య శిభిరాలు, పశువైద్యశిభిరాలు నిర్వహిస్తారన్నారు. ఈ నెల 7వ తేదీన గ్రామ స్థాయిలో 5-కెరన్, 11వ తేదీన మండల స్థాయిలో అవార్డులు, మెగా గ్రౌండ్ మేళా, ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తారన్నారు. ఈ నెల 2వ తేదీన సాంఘిక, గిరిజన, వెనుకబడిన తరగతులు, కాపు, బ్రాహ్మణ సంక్షేమం, మహిళాభివృద్ధి, బాలల సంక్షేమం, విభిన్నప్రతిభావంతులు, వయోవృద్ధులు, మైనారిటీ సంక్షేమంపై, సమావేశాలు నిర్వహిస్తా రన్నారు. 3వ తేదీన ఆరోగ్యం, ఆనందం, 4వ తేదీన స్వఛ్ఛాంధ్ర, ఓడిఎఫ్/ఓడిఎఫ్ ప్లస్ పై కార్యాచరణ ప్రణాళిక, 5వ తేదీన విద్యా, వికాశం పై కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. 6వ తేదీన గ్రామాలలో మౌళిక సదుపాయాలు, 7వ తేదీన సహజవనరులు, నీరు, నిధులు, నీటి పారుదల మరియు గ్రీన్ కవర్ స్టాటస్, 8వ తేదీన వ్యవసాయం అనుబంధ రంగాల అభివృద్ధి 9వ తేదీన సుపరిపాలనలో సాంకేతిక వినియోగం, 10వ తేదీన విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్, పేదరికం పై గెలుపు, 11వ తేదీన ఆనందలహరి కార్యక్రమాలు నిర్వహిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుక



తణుకు మనం న్యూస్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మురికి వాడల్లో నివాసం ఉంటున్న నిరుపేదల సమక్షంలో ఉందుర్తిపాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రముఖ న్యాయవాది కలిదిండి పద్మావతి మాట్లాడుతూ నిరుపేదల మధ్య నూతన సంవత్సర వేడుక జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఉందుర్తి పాల్ ఫౌండేషన్ చేస్తున్న సేవల పట్ల తన సహకా రం అందిస్తానన్నారు. అనంతరం ఫౌండేషన్ ఛైర్మన్ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ పేదల ప్రజల సంక్షేమే ధ్యేయంగా తాము పనిచేస్తున్నామన్నారు. సమాజంలో చాలా మంది నిరుపేదలు ఆకలితో అలమటిస్తున్నారని, తమ ఫౌండేషన్ ద్వారా వీరికి అన్ని విధాలా సాయం అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో విప్పర్తి వంశీ, ఉందుర్తి పద్మారావు, జిన్నూరి ప్రతాప్, సిర్రా రాజు, గెద్దం రాజ్‌కుమార్, విప్పర్తి తారా, నేకూరి తరుణ్, పెద్ద వంశీ, జోహన్సన్ పాల్ పాల్గొన్నారు.

కొత్తసంవత్సర వేడుకల్లో అపశృతి

- **మద్యంమత్తులో యువత**
- **ఒకరు మృతి, నలుగురికి తీవ్రగాయాలు**

మనం ఏలూరు సిటీ: నూతన సంవత్సర వేడుకలు కొందరి కుటుంబాల్లో ఆనందాన్ని నింపితే, కొందరి కుటుంబాల్లో విషాదాన్ని నింపాయి. వేరువేరు ప్రాంతాల్లో మద్యం మత్తులో వాహనాలను నడిపిన కొందరు ఎదుటివారిని ఢీకొనగా నాలుగురు తీవ్రగాయాల పాలైయ్యారు. మద్యం సేవించిన యువకుడు వాహనాన్ని రైలింగ్‌కు ఢీకొట్టగా అతడు మృతి చెందాడు. పోలీసు కథనం ప్రకారం తాడేపల్లి గూడెం రూరల్ మండలం ఏలూరు రోడ్డుకు చెందిన పిడుగు నాగేశ్వరరావు, స్థానికంగా కన్యాకపరమేశ్వరి గుడి సమీపంలో నైట్ వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం సాయంత్రం రోడ్డు దాటి అట్టువైపు వెళ్తున్న సమయంలో మద్యంసేవించిన యువకుడు ద్విచక్రవాహనంపై వచ్చి ఢీకొట్టి అక్కడినుండి పారారైయ్యాడు. తీవ్ర గాయాలపాలు కావడంతో అతన్ని స్థానిక ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడం 108 వాహనంలో ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుప్రతికి తరలించారు. వైద్యులు చికిత్స అందిసున్నారు. ఏలూరు శనివారపుపేటకు చెందిన చెన్నపాటి నాగేంద్రకుమార్ (23) స్థానికంగా పెయింటింగ్ పనులు చేస్తూ తల్లిదండ్రులతో జీవిస్తున్నాడు. ఇతనికి వావాహం కాలేదు. ఈక్రమంలో తాడేపల్లిగూడెం మండలం రాయిచర్ల గ్రామానికి చెందిన దాడి సాయి (23) స్నేహితునితో ఎపి5పిడబ్ల్యూ 9304 పల్సర్ బాజాజ్ వాహనంపై తెల్లవారు జాము 2 గంటల సమయంలో వెళ్తున్నారు. ఆశ్రం ఆసుపత్రి దాడిన తరువాత మద్యం మత్తులో ఉన్న అతను వాహనాన్ని అతివేగంగా నడుపుతున్నాడు. తెల్లవారు జామున మూడు గంటల సమయంలో జాతీయ రహదారి సమీపంలో క్రాష్‌బ్యారియర్స్‌ను ఢీకొట్టాడు. ఈ ఘటనలో సాయిని అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రగాయాలపాలైన అతన్ని ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తున్నారు. రూరల్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు. విశాఖపట్నం జిల్లా మధురవాడ ప్రాంతానికి చెందిన సాంభవరపు రాము శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో ఆర్‌టిసి డ్రైవర్‌గా పనిచేస్తూ భార్యపిల్లతో జీవిస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం మధ్యాహ్నం టెక్కలినుండి విజయవాడకు హైటెక్ బస్సు డ్రైవరుగా బయలుదేరి వస్తున్నాడు. ఈ క్రమంలో సోమవారం తెల్లవారు జాము 4 గంటల ప్రాంతంలో ఏలూరు మినీబైపాస్ ప్రాంతానికి చేరుకుని రోడ్డుప్రక్కగా బస్సును నిలిపుదల చేశాడు. రోడ్డు దాటే యత్నం చేస్తుండగా అదేసమయంలో ఆశ్రం వైపు నుండి హనుమాన్ జంక్షన్ వెళ్తున్న ఎపి 05పిడి 5296 అనే నెంబరు గల లారీ దాన్ని నడుపుతున్న డ్రైవర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా నడిపి రామును ఢీకొట్టాడు. ఈ ఘటనలో రాము త్రీవగాయా పాలైయ్యాడు. గాయాలపాలైన అతన్ని జాతీయ రహదారి పోలీస్ సిబ్బంది ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు. పెదపాడు మండలం వట్లూరు హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన నోహెల్ విజయవాడలోని సోని టివి కంపెనీలో పనిచేస్తూ భార్యబిడ్డలతో జీవిస్తున్నాడు. సోమవారం తెల్లవారుజామున తన ద్విచక్రవాహ నంపై భార్య ఇద్దరు కుమారులను వట్లూరులోని అత్తవారిఇంటివద్ద దింపాడు. అనంతరం హౌసింగ్ బోర్డుకాలనీకి అదే ద్విచక్రవాహనంపై వస్తుండగా ఏలూరు నుండి విజయవాడ వైపు వెళ్తుండగా హైటెక్ బస్సు వేగంగా వచ్చి నోహెల్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో నోహెల్ రోడ్డుపై పడి త్రీవగాయాలపాడైయాడు. తీవ్రగాయాపాలైన అతన్ని స్థానికులు 108 వాహనంలో ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స నందిస్తున్నారు.

డంపింగ్ యార్డులు తప్పనిసరి

జిల్లా కలెక్టర్ డా. కాటంనేని భాస్కర్

ఏలూరు, మనం న్యూస్ బ్యూరో : జిల్లాలో అన్నీ గ్రామపంచాయతీల్లో తప్పనిసరిగా డంపింగ్ యార్డులు ఉండి తీరాల్సిందేనని జిల్లా కలెక్టర్ డా. కాటంనేని భాస్కర్ చెప్పారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. కాటంనేని భాస్కర్ ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా భీమడోలు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన బి. శివ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తూ లక్ష్మీపురం గ్రామంలో సుమారు 40 సంవత్సరాల నుండి నివసిస్తున్నామని ఇటీవల పంచాయతీ అధికారులు గ్రామంలో డంపింగ్ యార్డు, వర్మీకంపోస్టు షెడ్డును నిర్మిస్తున్నారని దానివలన దుర్వాసన వచ్చి అనారోగ్యం ఏర్పడే ప్రమాదముందని కావున డపింగ్ యార్డు, వర్మీకంపోష్టు నిర్మాణాలను నిలుపుదల చేయాలని కోరారు. దీనిపై కలెక్టర్ డా. భాస్కర్ స్పందిసూ గ్రామాల్లో ఎక్కడ చూసినా చెత్తా చెదారం కనిపోస్తుందని గ్రామసీమలుగా పేరుగాంచిన పల్లెలు అపరిశుభ్ర వాతావరణంతో కనిపిస్తున్నాయన్నారు. చెత్తా చెదారం వలన గ్రామాల్లో ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని కాబట్టి చెదారాన్ని తరలించేదుకు డంపింగ్ యార్డులు తప్పనిసరగా ఉండాల్సిం దేనన్నారు. సేకరించిన చెత్తను రీసైక్లింగ్ ద్వారా ఎరువుగా మార్చడం జరుగుతుందని చుట్టుప్రక్కల ప్రజలకు ఏవిధమైన అసౌకర్యం, దుర్వాసన లేకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని కావున ప్రజలు డంపింగ్ యార్డు నిర్మాణంపై ఎటువంటి ఆందోళనా చెందనవసరం లేదని కలెక్టర్ డా. కాటంనేని భాస్కర్ చెప్పారు. గ్రామాలు పచ్చదనంతో ఆరోగ్యంగా ఆహ్లాదకరంగా ఉండాలంటే గ్రామాల్లో ఎక్కడా కూడా చెత్త అనేది లేకుండా చేయాలన్నారు. అత్తిలి మండలం కొమ్మర గ్రామానికి చెందిన మంతెన వెకంటరామకృష్ణ వినతిపరతం సమర్పిస్తూ గ్రామంలో నివాస గృహాలకు అతి సమీపంలో చేపల చెరువులున్నాయని ఇటీవల ఆచెరువుల్లో చేపలకు బదులు రొయ్యలపెంపకం సాగిస్తున్నారని రొయ్యల సాగు వలన చుట్టుప్రక్కల నీరు కలుషితమైన మంచినీటికి బదులుగా ఉప్పునీరు వస్తోందన్నారు. డ్వామా అధికారులు దీనిపై పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సోమవారం జరిగిన మీకోసం కార్యక్రమానికి ప్రజలు తక్కువసంఖ్యలో హాజరై తమ వినతులు అందజేసారు. కాగా జిల్లాలో నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా ప్రతీ ఒక్కరూ తన బంధువులకు, స్నేహితులకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలుపుకునే సందర్భంలో మీకోసం కార్యక్రమానికి ప్రజలు తక్కువసంఖ్యలో హాజరై వినతులు అందజేసారు. తమవద్ద 3 లక్షలరూపాయలు అప్పుతీసుకుని ఒకవ్యక్తి ఎగనామం పెట్టాడని ప్రాంసరి నోటు ఉన్నదని అది మూడేళ్లకాలపరిమితి ముగియడంతో డబ్బులు రావని చెబుతున్నారని ఉండ్రాజవరం గ్రామానికి పి.వెంకటసూర్య కలెక్టర్ దృష్టికి తీసుకురాగా డా.భాస్కర్ స్పందిస్తూ వ్యక్తిగత అప్పుల విషయంలో ప్రభుత్వజోక్యం ఉండబోదని కోర్టును ఆశ్రయించి డబ్బు రాబట్టుకోవచ్చునని మూడేళ్ల కాలపరిమితి పూర్తయినా కోర్టులో వాటిని సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జేసి పులిపాటి కోటేశ్వరరావు, అడిషినల్ జేసి యంహెచ్. షరీఫ్, డిఆర్ఓ కట్టా హైమవతి, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, డిపివో యం. వెంకటరమణ, డిఆర్‌డిఏ పిడి పంచాయతీరాజ్ ఎస్ఈ మాణిక్యం, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి లాల్ అహ్మద్, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తయేట కొత్త క(న)ష్టం



శంఖవరం, మనం న్యూస్: శంఖవరం మండలం వి.వెంకటాపురంలో ఒంటరిగా శేష జీవితం గడుపుతున్న మోకిరెడ్డి సీతాయమ్మ (78)ఈ అగ్ని ప్రమాదానికి గురైంది. రోజూ మాదిరిగానే ఆదివారం రాత్రి కూడా తన గుడిసెలో మంచంపై నిద్రించింది. ఎలా అగ్ని ప్రమాదం జరిగిందేమోగాని సరిగ్గా తెల్లవారు జామున 3 గంటలకు బిగ్గరగా సీతాయమ్మ కేకలు వేసింది. అదే సమయంలో నూతన సంవత్సర వేడుకలు ఏర్పాట్లకు సిద్ధమౌతున్న కొంతమంది మహిళలు ఆ అరుపులు విని వెంటనే సీతాయమ్మ దగ్గరకు వచ్చారు. ఆ సమయంలో మంచంపై నిద్రిస్తున్న సీతాయమ్మకు చలినుంచి రక్షణ నిచ్చేందుకు ఆమె పక్కకు పక్కనే తాటాకుల గుడిసె పంచ నుంచి మంచం వరకూ వేలాడ కట్టిన ప్లాస్టిక్ చాపకు మంటలు అంటుకొని సీతాయమ్మకూడా పాక్షికంగా కాలిపోవడాన్ని గమనించారు. వెంటనే స్పందించిన మహిళలు ఆమెను మంటల నుంచి రక్షించి బయటకు తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో సీతాయమ్మ శరీరం అంతా కాలిపోయింది. ఇల్లుకూడా పూర్తిగా దగ్ధమయ్యింది. ఇంట్లోని ఆమె సామాగ్రి మొత్తం కాలి బూడిదైంది. ఆమె వృద్ధాప్య ఫించన్, రేషన్ కార్డు, కొంత మేర నగదు కాలిపోయింది. మొత్తం మీద రూ.లక్ష ఆస్థి నష్టం సంభవించింది. ఇల్లుకాలి నిరాశ్రయురాలై, కట్టు బట్టలతో మిగిలిన సీతయమ్మను ఇరుగు పొరుగు ఇంట్లో పెట్టి ప్రధమ చికిత్స అందించారు. ప్రైవేటు వైద్యులు దాసరి రాజేష్ కుమార్ ఆమెకు ఉచిత వైద్యాన్ని, మందులను అందించారు. సీతాయమ్మ భర్త గనిరాజు పదేళ్ళ క్రితమే మరణించగా ఆమెకు ఉన్న ఆరుగురు కుమార్తెలు ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్నారు. ఈ క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. మనం పాత్రికేయుడు తహసీల్దార్ జి.సునీతకు ఫోన్‌లో ఉదయాన్నే సమాచారాన్ని అందించగా విఆర్ఓ సీతారాజరాజును పంపించి వివేదిక తీసుకున్నారు. ప్రభుత్వ పరంగా ఆమెకు అందాల్సిన ఆర్థిక సహయాన్ని, ఇతరత్రా సహకాలను సీతాయమ్మకు అందిస్తామన్నారు.

అంబరాన్నంటిన టిడిపి పార్టీ సంబరాలు





పిఠాపురం, మనం న్యూస్: పిఠాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ టిడిపి నాయకుడు మాదేపల్లి వినీల్ వర్మ తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు గుండ్ల సుబ్బారావు ఆద్యర్యంలో టిడిపి శ్రేణులు కార్యకర్తలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఎఎంసి చైర్మన్ మాదేపల్లి వినీల్ వర్మ నివాసం వద్ద జరిగిన ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ న్యూ ఇయర్ వేడుకలను పురష్కరించుకుని ఎఎంసి చైర్మన్ వినీల్ వర్మ చేతులు మీదుగా కేకును కత్తిరించారు. అనంతరం పార్టీ నాయకులు ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. అనంతరం వినీల్ వర్మ గండ్ల సుబ్బారావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీగా మోటార్ బైక్లపై పిఠాపురం తరలివెళ్లారు. ఎమ్మెల్యే వర్మకు నూతన సంవత్సర శుభాకాంక్షలు పుష్పగుచ్చాలు అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సీనియర్ టిడిపి పార్టీ నాయకులు, ఏలేరు నీటి సంఘం కాడారి బాబ్జి, పార్వత కొండమ్మ, గంధ్ర సుబ్రహ్మణ్యం మున్సిపల్ వైస్ చైర్మన్ పడాల రాంబాబు, రావూరి, సత్తిబాబు , శివాలయం చైర్మన్ అనిశెట్టి సూరన్న, రామిశెట్టి బాబులు గిట్టుతూరి, సత్తిబాబు, కస్తా వెంకటరమణ యువ తెలుగుదేశం పార్టీ నాయకుడు కసిరెడ్డి వెంకట పద్మరాజు టిడిపి పార్టీ జిల్లా అధికార ప్రతినిధి జ్యోతుల భీముడు, మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు కేదారిశెట్టి వసంతలక్ష్మి ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. గొల్లప్రోలు నుండి కార్యకర్తలు పిఠాపురం వరకు టిడిపి పార్టీకి జైజైలు పలుకుతూ జాతీయ రహదారి కోలాహాలంగా మారింది.

జన్మభూమిని పండుగలా జరుపుతాం

ఎమ్మెల్యే కలువపూడి శివ



నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

ఆకివీడు, మనం న్యూస్: జన్మభూమి – మావూరు కార్యక్రమాన్ని సంక్రాంతి సంబరాలు మాదిరిగా నిర్వహిస్తామని ఉండి ఎమ్మెల్యే కలువపూడి శివ అన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా సోమవారం పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, అధికారులు ఎమ్మెల్యే శివకు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివ ప్రజలకు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నేటి నుండి ప్రారంభం కానున్న జన్మభూమిని ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఇందుకోసం అధికారులు, ప్రజాప్రతినిదులను సిద్ధంచేసామన్నారు. అందరూ సంతోషంగా వుండాలని ఆకాక్షించారు. శివను కలిసిన వారిలో ఎఎంసి చైర్మన్ మోటుపల్లి ప్రసాద్, సర్పంచ్ గణపతి, బిసి చైర్మన్ తోట ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

నాయకుల ఇంట నూతన సంవత్సర కోలాహలం



రావులపాలెం, మనం న్యూస్ : నూతనఆంగ్ల సవత్సరం 2018ని పురస్కరించుకొని మండలపరిధిలోని నాయకులు, అధికారులు ఇంట సందడి నెలకొన్నది. సోమవారం నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు నాయకులు, కార్యకర్తలు, అధికారులు వారి అభిమానాన్ని చాటుకుంటూ గోపాలపురంలోని స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, రావులపాలెంలోని డిసిఎమ్మెస్ చైర్మన్ కె.వి. సత్యనారాయణరెడ్డి, గోపాలపురంలోని నియోజకవర్గ కాంగ్రేస్‌పార్టీ ఇన్‌చార్జ్ ఆకుల రామకృష్ణ, రావులపాలెంలోని ఎంపిపి కోట చెల్లయ్య, జడ్పీటీసి సాకా ప్రసన్నకుమార్,సర్పంచ్‌పోతుమూడి విజయలక్ష్మి, ఉపసర్పంచ్ కొవ్వూరి జగన్నాధరెడ్డి, మండల ప్రతిపక్షనేత కుడిపూడి శ్రీనివాస్, సర్కిల్‌ఇన్‌స్పెక్టర్‌ఆఫ్ పోలీస్ బొక్కా పెద్దిరాజుల ఇండ్లవద్దకు ఉదయాన్నే చేరి పూలబొకేలు,పండ్లు అందజేసి ఆంగ్ల నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలందరూఈ నూతనసంవత్సరంలో శుఖశాంతులతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.

రానున్నది జగనన్న కాలం



అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేస్తున్న సర్రాజు

ఆకివీడు, మనం న్యూస్: అధికార పార్టీతో విసిగిపోయిన ప్రజలకు రానున్నది జగన్ శఖమేనని మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్‌సిపి నాయకులు పాతపాటి సర్రాజు అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా వైఎస్ఆర్‌సిపి నాయకులు పెద సంఖ్యలో ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిటిసి పుష్పాల పండు తీసుకు వచ్చిన భారీ కేక్‌ను ఆయన అబిమానుల సమక్షంలో కట్‌చేసారు. ఈ సందర్భంగా సర్రాజు మాట్లాడుతూ జగన్ ప్రకటించిన నవరత్నాలు పథకాలు ప్రజల్లోకి చొచ్చుకువెళ్ళాయన్నారు. ఎన్ని కలు ఎప్పుడు జరిగిన వైఎస్ఆర్‌సిపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రజలందరికి నూతన సంవత్సర శుభాక్షాంక్షలు తెలిపారు.

జన్మభూమిని జయప్రదం చేయండి

ఆకివీడు, మనం న్యూస్: నేటి నుండి మండలంలో జరగనున్న జన్మభూమి – మా వూరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎఎంసి చైర్మన్ మండల టిడిపి అధ్యక్షులు మోటుపల్లి ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేసారు. 2వ తేదీన పెదకాపవరం, చినకాపవరం, 3 తేదీన గుమ్ములూరు, అప్పారావుపేట, 4వ తేదిన తరటావ, కోళ్ళపర్రు, 5 వ తేదీన రాజులపేట, చినమిల్లిపాడు, 6వ తేదిన సిద్ధాపురం, 8వ తేదీన అజ్జమూరు, కుప్పనపూడి, 9వ తేదీన అయిభీమవరం, మందపాడు, 10వ తేదీన చెరుకుమిల్లి, దుంపగడప, 11వ తేదీన ఆకివీడు గ్రామాలలో జరుగుతాయన్నారు. ప్రతీరోజు గ్రామసభలలో ఎమ్మెల్యే కలువపూడి శివ పాల్గొంటారని అన్నారు. గ్రామాల్లో సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువస్తే పరిష్కారిస్తామన్నారు.

నేడు సిద్ధాంతంలో 5వ విడత జన్మభూమి

పెనుగొండ, జనవరి 1, మనం న్యూస్: పెనుగొండ మండలం, సిద్ధాంతం గ్రామంలో నేడు పంచాయితీ కార్యాలయం వద్ద 5వ విడత జన్మభూమి కార్యక్రమము ఉదయం 11లకు మొదలవుతుందని, ఈ కార్యక్రమములో రాష్ట్ర కార్మిక శాఖామాత్యులు పితాని సత్యనారాయణగారు పాల్గొంటారని గ్రామ సర్పంచ్ బిరుదుగంటి రత్నరాజు తెలిపారు. ఈ జన్మభూమిలో సిద్ధాంతం గ్రామానికి కొత్తగా 131 రేషన్ కార్డులు, 80 ఫించన్లు మంజూరైనాయని ఇవి మంత్రివర్యుల చేతులమీదుగా అర్హులకు అందజేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమునకు ప్రభుత్వ సంబందిత అధికారులందరూ పాల్గొంటారు కావున గ్రామ ప్రజలు సమస్యలుతో కూడిన అర్జీలు ఏమైనా ఉంటే ధరఖాస్తు చేసుకోవచ్చని మనం ప్రతినిధికి తెలిపారు.

కోడి పందేల స్థావరాలపై దాడి

వి.ఆర్.పురం, మనం న్యూస్ : మండలంలో సంక్రాంతి పండుగకు ముందుగానే కోడి పందేలు,జూదాలు నిర్వహిస్తున్నారు. ఆది, సోమ వారం నాడు సోములగూడెం గ్రామంలో కోడి పందేలు నిర్వహిస్తునారని పోలీసులకు సమాచారం తెలియడంతో ఆ గ్రామానికి యస్ ఐ. రామకృష్ణ సిబ్బందిని తీసుకొని వెళ్ళడంతో అక్కడ పందెం రాయులు పోలీసులను చూసి పారిపోయినారు. అక్కడ ఉన్న కోడిపందేల కంచెను నిప్పుఅటించినారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బాలకృష్ణ, పి.సి సత్యనారాయణ, జోస్,విజయ్, శ్రీనివాస్, సిబ్బంది పాల్గోన్నారు.

నేటి నుంచి జన్మభూమి – మా ఊరు

వి.ఆర్.పురం, మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి మా ఊరు కార్యక్రమాలు జనవరి2 నుండి ఆయా గ్రామపంచాయితిల ప్రజా సమస్యల పరిస్కారం కోసం 2018 జనవరి2 తేది నుండి 6తేది వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు మండలంలోని 11 పంచాయితి పరిధిలో గల గ్రామాలలో జన్మభూమి మా ఊరు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు యం.పి.డి.ఒ కె. రామలింగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. 2వ తేది కుందులూరు,ములకనపల్లి, 3వ రామవరం, చినమట్టపల్లి, 4న రాజుపేట, పెదమట్టనల్లి 5న జీడిగుప్ప, తుమ్మిలేరు,శ్రీరామగిరి, 6. వడ్డిగూడెం,రేఖపల్లి గ్రామా పంచాయితిలో జన్మభూమి మా ఊరు కార్యక్రమాలు జరుగున్నట్లు తెలిపారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

రంపచోడవరం, మనం న్యూస్ : రంపచోడవరం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అడబాల బాపిరాజుగారి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా పార్టీ కార్యాలయంలో జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శ్రీమతి రాజేశ్వరి గారు మరియు మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వర్లు గారు హాజరై నాయకులకు కార్యకర్తల సమక్షంలో వంతల రాజేశ్వరి గారు కేక్ కట్చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యాక్షులు మడకం బాపన్న దొర ఆత్మ చైర్మన్ కడబల రమాయమ్మ సర్పంచ్ వై నిరంజిని దేవి ఎంపీటీసీ కారం శేషయమ్మ పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

గుణ్ణం జయరాజు తండ్రి పేరు గుణ్ణం సుబ్బారావు, ఇల్లపర్రు, పెనుగొండ మండలంనకు చెందిన వ్యక్తి యొక్క పాస్‌పోర్టు తాడేపల్లి గూడెం నుండి ఇల్లపర్రు వెళ్తుండగా పోయినది. పాస్‌పోర్టు దొరికిన వారు **9989653528** ఫోన్ నెంబర్‌లో తెలియజేయగలరు.

లింగంపర్తిలో వాసవి క్లబ్ ప్రారంభం



ఏలేశ్వరం,మనం న్యూస్: మండలంలోని లింగంపర్తి గ్రామంలో వాసవి క్లబ్ కపుల్స్ నూతన సభ్యులచే ప్రారంభించారు.లింగంపర్తి గ్రామంలోని ఆర్యవైశ్యులు చే నూతన వాసవి క్లబ్ ప్లాటినమ్ కపుల్స్ ప్రారంభించిన అనంతరం నూత కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరిగింది. ముఖ్య అతిధులుగా పాల్గొన్న వెలగా వెంకట నగేష్, కొత్త వినయ్ శ్రీకాంత్, సిసివిఎస్ఎన్ మూర్తి, వి. ప్రేమ్ కుమార్ వారి సమక్షంలో క్లబ్ ను ప్రాంభించారు. ఈసందరేంగా వారు మాట్లాడుతూ నూతన కార్యవర్గం తమ సేవలతో ప్రత్యేక గుర్తింపు పొందాలన్నారు. ప్రజలకు సేవచెయ్యడంలో వాసవి క్లబ్ ముందుండాలని సభ్యులుకు చూసించారు. అనంతరం ప్రెసిడెంట్ గా మద్దుల శ్రీను , సెక్రెటరీగా నల్లజర్ల శ్యామ్ సుధీర్ , ట్రెజరర్ గా నగరకంటి ప్రకాశరావు , కార్యవర్గం ప్రమాణ శ్రీకారం చేశారు. ఈసందరేంగా ప్రెసిడెంట్ శ్రీను మాట్లాడుతూ గ్రామంలో క్లబ్ ఏర్పాటు చేయడానికి సహకరించిన గ్రామ పెద్దలకు, అలాగే వాసవి క్లబ్ ప్రెసిడెంట్ గా ఎన్నుకున్న క్లబ్ సభ్యులకు, కార్యవర్గానికి క తజ్ఞతలు తెలిపారు. క్లబ్ సభ్యులు అందరూ కలిసి సేవా కార్యక్రమాలు చేపట్టి, వాసవి క్లబ్ కపుల్స్ ని అభివ ద్ది చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేవకి రాంబాబు, , మెంట చిన్న నారాయణ, వాగు బుల్లియల్లంరాజు, నాగ బాబు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాల్లో కళాప్రదర్శనలు

ఏలూరు మనం న్యూస్ : పశ్చిమ గోదావరి జిల్లాలో 909 గ్రామపంచాయతీల్లో చేపట్టే జన్మభూమిమాఊరు గ్రామసభల్లో ప్రజలను చైతన్య పరచడానికి జనవరి 2వ తేదీ నుండి 6వ తేదీ వరకూ 15 బృందాలు, జనవరి 7వ తేదీ నుండి 11వ తేదీ వరకూ 15 బృందాలు ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గాలలో కళాప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు సమాచార శాఖ ఏడి విష్ణుబొట్ల భాస్కర నరసింహం ఒక ప్రకటనలో చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి జిల్లాలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాలలో సాంస్కృతిక కళాప్రదర్శనలు పెద్ద ఎ త్తున చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. జన్మభూమి గ్రామసభలు ఒక పండుగ వాతావరణంలో జరిగేలా ఈకళాప్రదర్శనలు జరుగుతాయని ఆయన చెప్పారు.

ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి కృషి

ముళ్ళపూడి బాపిరాజు



మనం ఏలూరు సిటీ : ప్రభుత్వోగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారని జిల్లా ప్రజాపరిషత్తు ఛైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు చెప్పారు. స్థానిక జడ్పి ఛైర్మన్ కేంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతిరాజ్ మినిస్టీరియల్ అసోసియేషన్ ప్రచురించిన వార్షిక కేలండరును బాపిరాజు ఆవిష్కరించారు. నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. సమాజంలో ప్రభుత్వోద్యోగులు ఎంతోకీలకపాత్ర పోషిస్తున్నారని వారి సంక్షేమానికి ప్రభుత్వం అన్నీవిధాల తగుచర్యలు చేపడుతుందని ఆయన చెప్పారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా చర్చించి పరిష్కరించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్యేయమని ఇటువంటి స్థితిలో ప్రభుత్వోద్యోగులు ప్రజా సమస్యల పరిష్కారంలో తమ వంతు పాత్ర పోషించాలని ప్రభుత్వపరంగా రావాల్సిన రాయితీలు, ఇతర లబ్ధిని అందించడంలో ముఖ్యమంత్రి తగు చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చేస్తారని ఆయన చెప్పారు. జిల్లా పరిషత్తు పరిధిలో పల్లెసీమల ప్రగతికి ఎ ంతోకృషి చేస్తున్న పంచాయితిరాజ్ ఉద్యోగులను ఆయన అభినందించారు. రాష్ట్రంలో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలోనూ క్రొత్త పిఆర్సి నియామకంలోనూ చంద్రబాబు తనవంతు నిర్ణయాలను తీసుకునేలా తాను కూడా ఉద్యోగుల సమస్యలను ప్రస్తావిస్తానని బాపిరాజు చెప్పారు. ఈకార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ పంచాయితిరాజ్ మినిస్టీరియల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జి. శ్రీధర్ రాజు, ఆకుల వెంకట సుబ్బారాయన్, కె. ప్రసన్న, ప్రకాష్, పి. సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పెనుమర్తి ఇంట న్యూ ఇయర్ సందడి





జంగారెడ్డిగూడెం, మనంన్యూస్: స్థానిక గవర్నమెంట్ ఆస్పత్రి వెనుక ఉన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెనుమర్తి రామ్‌కుమార్ ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ భవనం నందు సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుండి సాయంత్రం వరకు నూతన సంవత్సర వేడుకలా, ఉత్సవంలా కనిపించాయి. స్నేహితులు, బంధుమిత్రులు, అధికారులు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, పోలీసు అధికారులు, డ్వాక్రా సంఘ మహిళలు, పంచాయతీ కార్మీకులు, జంగారెడ్డిగూడెం పరిసర గ్రామాల ప్రజలు, టిడిపి నాయకులు, రామ్ కుమార్ యువసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ న్యూ ఇయర్ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనేక మంది తీసుకొచ్చిన సుమారు 50 కి పైగా న్యూ ఇయర్ కేక్స్ ని రామ్ కుమార్ కట్ చేశారు. ఆ కార్యక్రమంలో పాల్గొన్నవారు రామ్‌కుమార్ సేవా కార్యక్రమాలను, సహాయాన్ని కొనియాడారు. ఆపదలో ఉన్నవారు ఎవరైన అర్ధ రాత్రి సమయంలో ఇంటికి వచ్చిన సహృదయంతో ఆదుకొనే మంచి మనిషి మా రామ్‌కుమార్ అన్న... అంటూ మహిళలు సంతోషంతో పులకిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు అందించారు. దివ్యాంగులు సైతం రామ్‌కుమార్ కి శుభాకాంక్షలు చెప్పాలని ఎన్టీఆర్ భవన్ కార్యాలయానికి తరలి వచ్చారు. దీంతో ఆయన ఆనందంతో మైమరచిపోయారు. ఇంతటి ఘనమైన ప్రేమను చూపిస్తున్న పట్టణ,రూరల్ ప్రాంత ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు పదవులు ఉన్నా, లేకున్నా నిరంతరం ప్రజల పక్షాన ఉంటానని, అదే నాకు గొప్ప పదవి అని, రామ్‌కుమార్ తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు కొత్త జీవితానికి నాంది పలకాలన్నారు. నూతన సంవత్సరంలో ప్రజలం దరు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని కోరారు.

జన్మభూమి - మాఊరు ఏర్పాట్లు పూర్తి

ఆర్‌డివో చక్రధరరావు



ఏలూరు మనం ప్రతినిధి : ఏలూరు డివిజన్‌లోని 16 మండలాల్లో ఈనెల 2 నుండి 11వ తేదీవరకూ 5వ విడత జన్మభూమిమాఊరు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సర్వసన్నద్ధంగా ఉన్నామని ఏలూరుఆర్‌డివో జి. చక్రధరరావు చెప్పారు. స్థానిక ఆర్‌డివో కార్యాలయంలో సోమవారం మీకోసం కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వినతులను ఆయన స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ప్రతీ మండలంలో ప్రతీరోజూ కొన్ని గ్రామాలువారీగా జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రత్యేక కార్యాచరణను రూపొందించడం జరిగిందన్నారు. జన్మభూమి కార్యక్రమంతోపాటు ఈనెల 2 నుండి 11వ తేదీవరకూ అన్నిగ్రామాల్లో మూడు కేటగిరీలు క్రింద మహిళలకు, పురుషులకు వివిధ స్పోర్ట్స్, గేమ్స్, ఇతర అంశాల్లో పోటీలను నిర్వహిస్తామని ఇందులో భాగంగా 25 ఏళ్ల లోపు, అదేవిధంగా ప్రతీ గ్రామం, గ్రామపంచాయతీల్లో ప్రజలకు కల్పిస్తున్న పది మౌలిక సదుపాయల కల్పనలో ఆయా గ్రామ, గ్రామపంచాయతీల్లో అమలు చేసిన తీరునుబట్టి స్టార్ రేటింగ్ ఇవ్వడం జరుగుతుందని ఆయన చెప్పారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యక్రమాలు అమలుపై గ్రామస్థాయి సంతృప్తిపై సర్వేకూడా రూపొందించడం జరుగుతుందన్నారు. అదేవిధం గా జన్మభూమి కార్యక్రమంలో క్రొత్త రేషన్ కార్డులు, చంద్రన్న భీమా క్లెయిమ్‌ల పరిష్కారం, ఇళ్లస్థలాలు, కార్మికశాఖ ద్వారా స్కాలర్ షిప్‌ల పంపిణీ కార్యక్రమాలు కూడా ఉంటాయన్నారు. జన్మభూమి కార్యక్రమంకు ప్రోగ్రాం మేనేజ్‌మెంట్ కమిటీలు నియమించడం జరుగుతుందన్నారు. ఇందుకోసం ఆగ్రామంలో సీనియర్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పర్యవేక్షణ ఉండేలా చూడడం జరుగుతుందన్నారు. ప్రతీ గ్రామపంచాయతి కార్యదర్శి, విఆర్ఓ, విలేజ్ అసిస్టెంట్, అంగన్‌వాడీ టీచర్లను గ్రామస్థాయిలోనూ, బిల్ కలెక్టరు, శానిటరీ ఇన్స్‌పెక్టర్లను వార్డు స్థాయిలోనూ తప్పనిసరిగా ప్రతీరోజూ జన్మభూమి కార్యక్రమం లో పాల్గొనేలా చూడడం జరుగుతుందన్నారు. ప్రతీ మండలంలో జన్మభూమి కార్యక్రమం పర్యవేక్షిం చేందుకు మండల ప్రత్యేకాధికారులను నియమిం చడం జరిగిందని జి. చక్రధరరావు వివరించారు. ప్రతీరోజూ ఆయా గ్రామాల్లో నిర్వహించే జన్మభూమి కార్యక్రమాలను వివరిస్తూ మండల స్థాయి బృందం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ప్రార్ధనాగీతంతో మొదలుపెట్టి ముఖ్యమంత్రి సందేశం, జన్మభూమి ప్రతిజ్ఞ, గ్రామంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు, సమాజవికాసం, కుటుంబవికాసంపై వివరణ, అనంతరం సంతృప్తి ఆనందం సర్వే నివేదిక రూపకల్పన అనంతరం ప్రజల నుండి వచ్చిన వినతుల పరిష్కార యాక్షన్ టేకెన్ రిపోర్టు వివరించడం జరుగుతుందన్నారు. అనంతరం ఉపకరణాల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈకార్యక్రమానికి అనుసంధా నంగా వైద్యఆరోగ్య శాఖచే హెల్త్ కేంపులు, పశుసంవర్ధకశాఖచే వెటర్నరీ కేంప్‌లు నిర్వహించబడతాయన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం ధ్యేయంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమిమాఊరు కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. ఆయా గ్రామాల్లో నిర్వహించే సమయాల్లో ప్రజలు పెద్ద ఎ త్తున హాజరై 5వ విడత మాఊరు జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్‌డివో చక్రధరరావు కోరారు.

జన్మభూమిలో రేషన్ కార్డులు పంపిణీ

జేసి పులిపాటి కోటేశ్వరరావు



ఏలూరు మనం న్యూస్ : జన్మభూమిలో అర్హులైన పేదలకు తెల్లరేషన్ కార్డులు పెన్షన్లు అందిస్తున్నట్లు జేసి పులిపాటి కోటేశ్వరరావు చెప్పారు. స్థానిక జేసి బంగ్లాలో సోమవారం నూతన సంవత్సరంసందర్భంగా సమాచార శాఖ ఏడి భాస్కర నరసింహం ఆధ్వర్యంలో సమాచార శాఖ డివిజినల్ పిఆర్‌ఓ ఆర్‌వియస్. రామచంద్రరావు, ఏపిఆర్‌ఓలు దుర్గా ప్రసాద్, సాయిబాబా, సమాచార శాఖ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి పులి వినాయకబాబులు జేసికి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో పేదల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను విస్తృతస్థాయిలో ప్రజల వద్దకు తీసుకెళ్లడంలో సమాచార శాఖ మరింత కష్టపడి పనిచేయాలని కోటేశ్వరరావుకోరారు. జనవరి 2వ తేదీ నుండి 11వ తేదీ వరకూ జరిగే జన్మభూమి గ్రామసభల్లో పేదల సంక్షేమంకోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కార్యక్రమాలను తెలియజేయాలని ఆయన కోరారు. జిల్లాలో అర్హత గల ప్రతీ పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ది చేకూర్చాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని కోటేశ్వరరావు చెప్పారు. ప్రభుత్వం ఈసారి జన్మభూమి కార్యక్రమాన్ని మరింత పటిష్టవంతంగా సమర్ధవంతంగా నిర్వహించ డానికి అన్నీ ఏర్పాట్లు చేసిందని ప్రతీ గ్రామంలో గ్రామాభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపకల్పన చేస్తున్నామని కోటేశ్వరరావు చెప్పారు.

జనవరి ఒకటి...జనం సందడి ఒకటే

నూతనోత్సాహంతో నూతన వత్సర వేడుకలు

శంఖవరం,మనం న్యూస్ :జనవరి ఒకటిన జనమంతా ఒకటే సందడి చేస్తూ ప్రత్తిపాడు నియోజక వర్గంలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను నూతనోత్సహంతో జరుపుకున్నారు. ఆదివారం ఉదయం నుంచే నియోజక వర్గంలో నూతన సంవత్సరానికి స్వాగత సన్నాహాలు మొదలు పెటారు.ఉదయం నుంచి అర్ధరాత్రి 12 గంటలు సమయం దాటేవరకూ ఎంతో ఉత్సాహంతో ఉత్సుకతతో ఎదురుచూచిన యువత కొత్త సంవత్సరంలోకి ప్రవేశించగానే కొంగొత్త ఆశలతో, ఆశయాలతో ఒకరికొకరు కేరింతలు,తుళ్ళింతలతో పర్వరం ఆలింగనం చేసుకొని ఆత్మీయంగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.పరస్పరం మిఠాయి లను తినుపించుకున్నారు.తప్పట్లు,ఆనందం వెల్లు విరిసేలా నింగినంటేలా కేరింతలు కొట్టారు.బహు మతులను అందజేసుకున్నారు.యువత,ప్రజానికం ఆంగ్ల కొత్త సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకోవడం ఒకెత్తుఅయితే ప్రత్తిపాడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ ఆద్వర్యంలో శంఖవరంలోని ఆయన స్వగృ హాం వద్ద,అలాగే ప్రత్తిపాడు ఎమ్ఎల్ఏ వరుపుల సుబ్బారావు ఆద్వర్యంలో ఆయన స్వగ్రామమైన లింగంపర్తిలోను ఎంతో ఆడంబరంగా, ఆనందో త్సహాలతో అభిమానులు, బంధువులు,పార్టీ కార్యక ర్తలు,నేతలు,ప్రజల,అధికారులు సమక్షంలో జరుపు కున్న నూతన సంవత్సర వేడుకల సంరంభం మరోకెత్తు. శంఖవరంలోని ప్రసాద్‌కు,లింగంపర్తిలో ఎమ్ఎల్ఏకు శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజక వర్గం నుంచి వేలాది మంది పోటెత్తి వచ్చారు. ఈ నేతలకు శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రజలు పోటీ పడ్డారు. పూల గుత్తులు, పూల మాలల ధారణ,బహు మతులు ఇచ్చిపుచ్చుకోవడంతో శుభాకాంక్షలు తెలి పేందుకు ప్రత్యకంగా ఏర్పాటు చేసిన వేదికలు కళకల్లాడాయి. వేలాదిగా తరలి వచ్చిన ప్రజానికానికి ఈ రెండు చోట్లా అతిధి మర్యాదలు కూడా గౌరవ ప్రధంగా జరిగాయి.వీరందరికి అల్పాహారాలను, తేనీటి విందులు ఘనంగా ఏర్పాచేసారు.ఈ రెండు చోట్ల ప్రజలు తరలి వచ్చిన వివిద వాహనాలు బారులు తీరడంతొ రవాణాకు అంతరాయం కూడా జరిగింది.లిగంపర్తి, శంఖవరంలోని నేతల వేడుకల కోసం ప్రత్యేకంగా పండ్లు,పూల దుకాణాలు ప్రజల సౌకార్యార్ధం వెలిసాయి.నియోజక వర్గంలోని ఆయా గ్రామాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తిను బండారాలు,ఆహార పదార్ధాల అంగడలు కనువిందు చేసాయి.మైక్ సెట్ల కర్ణశోభిత సంగీతాలు,విద్యుత్ కాంతుల వెలుగు జిలుగులు ప్రజలను మరింత ఆకట్టుకొని కొత్తలోకాల్లో విహరింపజేసాయి.ఈ సందర్భంగా క్రైస్తవ, హిందూ,ముస్లీం దేవాలయాల్లో ప్రత్యేక ప్రార్దనలు,ఆరాదనలు, పూజలు గావించారు,చర్చి ఫాధర్‌లు,ఆలయాల పూజారుల శుభాశీశులు ప్రజలకు నిండుగా అందాయి. నియోజక వర్గంలోని ప్రతిగ్రామంలో యువత,ప్రజానీకం పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి అంబరానంటేలా సంబరాలు జరుపుకున్నారు.జనవరి ఒకటి అయినప్పటికీ జన్మభూమి కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం సెలవును ప్రకటించక పోవడంతో ప్రభుత్వ కార్యాలయాలు కూడా ఉద్యోగుల సందడి చేసుకున్నారు.ఉదయం 6గంటల నుంచే రెవెన్యూ కార్యాలయాల్లో జరిగిన టెలీ కాన్ఫిరెన్స్‌లు ఒకింత ఉద్యోగుల ఉత్సాహానికి కొన్ని గంటలపాటు ఆటంకంగా నిలిచాయి.తరువారత యదావిదిగా సిబ్బంది కార్యాలయాల్లోనూతనవత్సర వేడుకల్లో మునిగి పోయారు.


ప్రసాద్ ఇంటి వద్ద శుభాంక్షల సంరంభం


ఎమ్ఎల్ఏకు గజమాలతొ శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

జనరిక్ మందుల వల్ల పేద ప్రజలకు ఎంతో మేలు

విద్యాసంస్థల అధినేత ఆనందశేఖర్

గోపాలపురం, మనం న్యూస్ : జనరిక్ మందులు వల్ల పేద ప్రజలు ఎంతో మేలు జరుగుతుందని మెట్టప్రాంత విద్యావేత్త అలుగు ఆనందశేఖర్ అన్నారు. స్థానిక ఆంజనేయస్వామి ఆలయం రోడ్డులో సోమవారం అమాన్ ప్రజా జనరిక్ మందుల షాపును ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజలకు ఇంగ్లీష్ జనరిక్ మందుల షాపులు ఏర్పాటు చేయడం వల్ల ఇటు రోగులకు అందుబాటులో తక్కువ ధరలకు మందులు రావడం హర్షనీయమన్నారు. వైద్యవృత్తి నేడు వ్యాపారంగా మారిన తరుణంలో మందుల కంపెనీలతో లాలూచీ పడి మందులు పేర్లు రాయడం మాని కంపెనీలు పేర్లు రాయడం వల్ల సామన్య మద్యతరగతి ప్రజలు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రజాస్వామ్యంలో నేడు ఆర్థిక దోపిడి మందుల షాపుల నుంచి డాక్టర్లను ఆదేశించే స్థాయికి మందుల కంపెనీలు పెరిగాయంటే రాష్ట్రంలో దోపిడీ ఏ విదంగా ఉందో అర్ధం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం దేశంలో 64 వేల కంపెనీల మందులు ఉండగా కేవలం 500 కంపెనీలు మాత్రమే కచ్చితమైన మందులు అందచేస్తున్నారని దేశప్రజలు ఆరోగ్యంతో వ్యాపారాలు చేయడం వల్ల దేశ ఆర్ధిక పరిస్థితి కుంటుపడటంతో పాటు ప్రజల ఇబ్బందులు ప్రభుత్వాలు పట్టించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జనరిక్ షాపును బేతాళ ఇందిర శ్రీనివాస్‌లు ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకుని మందులు వైద్యులు వారి వృత్తులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మానవతా అద్యక్షులు ముద్దన మురళీకృష్ణ, సుందర్‌బాబు, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.


గోపాలపురంలో ప్రజాజనరిక్ షాపును ప్రారంభిస్తున్న అలుగు ఆనందశేఖర్

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



మోర్త, మనం న్యూస్ : ఉండ్రాజవరం మండలం మోర్త గ్రామంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు ఆలపాటి నరేంద్రగారు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. నిడదవోలు నియోజ కవర్గంలో కార్యకర్తలు, అభిమానులు విచ్చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు. అనంతరం పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు నియోజకవర్గ ప్రజలు కార్యకర్తలు మోర్త గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాలతీరుమారాలి

మాలమహాసభజిల్లా కోకన్వీనర్ వెంకటేశ్వర్లు

గోపాలపురం, మనం న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రబుత్వాల పనితీరు మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని 2017లో దేవప్రజలు అనేక వడిదుడుకులకు ఆర్ధిక సామాజిక అంశాలపై అవగాహాన లేక నానా ఇబ్బందులు పడ్డారని జిల్లా మాలమహాసభ కోకన్వీనర్ దొడ్డి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్ర పెద్దనోట్ల రద్దుచేయడంతో సామాన్య మధ్యతరగతి ప్రజలు ఆర్ధికంగా అవగాహాన లేక నానాఇబ్బందులు పడ్డారన్నారు. ప్రస్తుతం కేంద్రం తీసుకునే నిర్ణయాల వల్ల నల్లధనం ఉన్న బడాబాబులకు అండగా ఉందన్న విషయం దేశ ప్రజలకు అర్ధమయ్యిందన్నారు. ఏపీ రాష్ట్ర విభజన అనంతరం ప్రభుత్వం చేపట్టిన నీరు చెట్టు, ఇసుక అక్రమ రావాణాతో సామాన్యులు ఇంటి నిర్మాణాలకు నోచుకోకుండా చేసాయని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు నూతన సంవ త్సరంలో నిరుపేదలకు అండగా ఉండే పధకాలు ప్రవేశపెట్టి వారికి అండాలని ఆయన ఆకాంక్షించారు.


గోపాలపురంలో విలేకరులతో మాట్లాడుతున్న మాలమహాసభ జిల్లా కోకన్వీనర్ దొడ్డి వెంకటేశ్వర్లు

నూతన సంవత్సరంలో అన్ని మతాలకు ప్రాధాన్యత ఉండాలి

ముస్లిం నాయకుడు బేగ్ బషార్


గోపాలపురం గ్రామానికి చెందిన ముస్లిం నాయకుడు షేక్ బేగ్ బషార్

గోపాలపురం, మనం న్యూస్ : నూతన సంవత్స రంలో కులమతాలకు అతీతంగా ప్రభుత్వాలు పనిచేయాలని గోపాల పురం గ్రామా నికి చెందిన ముస్లిం నాయకులు షేక్ బషార్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కొత్త సంవత్సరంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకూ పలు కుల మతాల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నా పట్టించుకున్న దాఖలు లేకపోవడం వల్ల రాజమండ్రిలో మసీదులోకి చొరబడి ముస్లిం మత పెద్దను హత్యచేసి ఖురాన్‌ను తగులబెట్టే దాకా వచ్చిందన్నారు. ప్రభుత్వాలు పటిష్టంగా ఉంటే ఇటువంటి దుశ్చర్యలకు తావులేకుండా ఉండేదని ఆయన అభిప్రా యపడ్డారు. ఇంతవరకూ హత్యకు సంబంధించిన మతతత్వ వ్యక్తులను అరెస్ట్ చేయకపోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు



వేలివెన్ను, మనం న్యూస్ : నిడదవోలునియోజకవర్గం ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు స్వగ్రామం వేలివెన్నులో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా ఉదయం నుండి నియోజకవర్గ ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, నియోజకవర్గ అధికారులు, విచ్చేసి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియచేసారు. తెలుగుదేశం పార్టీ అభిమానులు గజమాలతో ఎమ్మెల్యే దంపతులను సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నా నియోజకవర్గ ప్రజలకు చాలా రుణపడియున్నాను. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని నన్ను ఎప్పుడైన నా నియోజకవర్గ ప్రజలు కలవచ్చునని అన్నారు. విచ్చేసిన కార్యకర్తలకు అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు.

నూతన సంవత్సరం సందర్భంగా స్వీట్లు, పండ్లు పంపిణీ చేసిన బిజెపి నాయకులు



కుక్కునూరు (మనం న్యూస్) నూతన సంవత్సరం సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు చేకూరి రమణరాజు ఆధ్వర్యంలో ప్రజలకు పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. సోమవారం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులను బిజెపి నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు అందించి, స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా తహసీల్దార్ రామానుజనేయులు, యంపిడి ఒ దుర్గాప్రసాద్, పిహెచ్‌సి వైద్యులు రామిశెట్టి అవినాష్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులపై శ్రద్ధ వహించాలి

జిల్లాకలెక్టరు డా. కాటంనేని భాస్కర్



ఏలూరు మనం న్యూస్ బ్యూరో : పిల్లలకు పాఠాలు బోధించడంలో గురువులు శ్రద్ధవహిస్తే ఒకతరం ఆవిష్కృతమై విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దబడతారని అప్పుడే భారతదేశం ప్రపంచానికి విద్యారంగంలో ఆదర్శంగా నిలుస్తుందని జిల్లా కలెక్టరు డా. కాటంనేని భాస్కర్ చెప్పారు. నూతన సంవత్సర సందర్భంగా స్థానిక కలెక్టరు కార్యాలయంలో సోమవారం పిఆర్టియు ఉపాధ్యాయ సంస్థ ముద్రించిన డైరీని కలెక్టరు ఆవిష్కరించారు. గతంలోమాదిరిగా ఇష్టానుసారం పాఠశాలలకు వెళ్లే సంస్కృతి పోయిందని ప్రతీ ఒక్కరూ నేడు విధిగా పాఠశాలలకు వెళ్లి ఖచ్చితంగా బయోమెట్రిక్ హాజరు వేయాల్సి ఉంటుందని ఇటువంటి స్థితిలో జిల్లాలో పనిచేస్తున్న 15వేలమందికి పైగా ఉపాధ్యాయులు నిర్ధేశించిన సమయంలో సమర్థవంతంగా పాఠాలు భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని అప్పుడే ఉపాధ్యాయ వృత్తికి సమాజంలో ఒక గౌరవం ఉంటుందని అంతేతప్ప జీతంకోసం పనిచేసే రోజులకు కాలంచెల్లిందని ప్రతిభలేకపోతే సమాజంలో రాణించే పరిస్థితులు లేవని అందుకే పాఠశాల స్థాయినుండే నాణ్యమైన విద్యాబోధన సాగించాలని కలెక్టర కోరారు. పాఠ్యపుస్తకాలోని అంశాలతోపాటు విద్యార్థినీ విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దే ఒకేషనల్ విద్య, వ్యాయామవిద్య, ఆరోగ్యవిద్య, జీవన స్థితిగతులు మెరుగుపరిచే వృత్తి నైపుణ్య విద్యావిధానాన్ని సమగ్రమంగా అమలు చేసే ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యతను ప్రతీ ఉపాధ్యాయుడూ నేటినుండి విధిగా అమలు చేయాలని డా. భాస్కర్ చెప్పారు. ఉపాధ్యాయుల్లో మార్పు వచ్చిందని నూరుశాతం సమాజ సంక్షేమానికి ఉపయోగపడేలా ఆధునిక విద్యావిధానాన్ని అమలు చేస్తామని పిఆర్టియు నాయకులు వెంకటేశ్వరరావు చెప్పారు. ఏపిటిఎఫ్ రూపొందించిన వార్షిక క్యాలండరును కలెక్టరు విడుదల చేసారు. ఈసందర్భంగా ఉపాద్యాయులకు కలెక్టరు ప్రత్యేక క్లాస్ తీసుకుని విద్యాబోధనపై శ్రద్ద చూపాలే తప్ప ఉపాధ్యాయులు రాజకీయాలు జోలికి వెళ్లవద్దని, భావిభారతపౌరుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దే గురుతర బాధ్యతను ఉపాద్యాయులు విడనాడ వద్దని ఆయన హితవుపలికారు.

ముస్లిం మైనారిటీలకు సంక్షేమపథకాల అమలు

ప్రభుత్వవిప్ దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్



మనం ఏలూరు సిటీ : ముస్లింల శ్మాశానవాటికలు, సంక్షేమపథకాల అమలుకు ప్రాధాన్యతివ్వాలని మైనారిటీ సంక్షేమ శాఖాధికారులను ప్రభుత్వవిప్ చింతమనేని ప్రభాకర్ కోరారు. సోమవారం దుగ్గిరాలలోని తన స్వగృహంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన పలువురు శాఖాధికారులతో ఆయా శాఖలకు సంబందించిన పనులు అమలు ప్రగతిపై చింతమనేని చర్చించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టరు యంహెచ్. షరీఫ్ ప్రభుత్వవిప్ చింతమనేని ప్రభాకర్‌కు పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని వాటన్నింటినీ క్షేత్రస్థాయిలో అమయ్యేలా చూడాన్నారు. ముఖ్యంగా తన నియోజకవర్గంలో ప్రతీ ముస్లిం కుటుంబానికి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రామలు అమలయ్యేలా చూడాలని దాంతోపాటు శ్మశానవాటికల ఏర్పాటు, అభివృద్ధికి నూరుశాతం సహకరించా లన్నారు. సమాజంలో మైనారిటీ ముస్లింలు పలుకారణాలతో వెనకబడి ఉన్నారని అటువంటి వారి కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి పరిచేందుకు సంబంధితాధికారులు వారికి నిర్దేశించిన కార్యక్రమాలన్నింటినీ అమలు చేసి మంచి ఫలితాలు సాధించాలన్నారు. జిల్లాలో ముఖ్యంగా మెట్టప్రాంతరైతులతోపాటు కృష్ణాడెల్టాకు సాగునీరు అందించే పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని రికార్డు సమయంలో పూర్తిచేసి సాఉగనీరు అందించడంమూలంగా కోట్లాదిరూపాయలు ఆదాయం రైతులకు వచ్చిందన్నారు. అదే స్పూర్తితో చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని కూడా వెంటనే పూర్తి చేసి పశ్చిమ గోదావరి జిల్లాలో రెండు లక్షల ఎకరాలతోపాటు కృష్ణాడెల్టాకు మరో రెండు లక్షల ఎకరా లకు సాగునీరు అందించడంలో జలవనరుల శాఖ ఇంజినీర్లు మంచి పట్టుద లతో పని చేయాలన్నారు. ఇటువంటి రైతులకు మేలు చేసే ప్రాజెక్టుల నిర్మాణంలో పాలుపంచ ుకోవడం ఈజలవనరులశాఖలో పనిచేస్తున్న ఇంజినీర్లకు వచ్చిన మంచి అవకాశంగా భావించాలన్నారు. వార చేసిన పనులను ఎప్పుడూ రైతులు గుర్తుంచుకుని మననం చేసుకుంటారని ప్రభాకర్ అన్నారు. జిల్లాలో ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు మెరుగైన వైద్యం అందించే విషయంపై దృష్టి సారించాలని తనను కలిసిన జిల్లా వద్యై ఆరోగ్యశాఖాధికారి డా. సుబ్రహ్మణ్యేశ్వరికి చింతమనేని ప్రభాకర్ సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రతీ ఏటా కోట్లాది రూపాయలు ఖర్చుచేస్తున్నాయని అయితే దానికనుగుణంగా మెరుగైన ఫలితాలు అందినప్పుడే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాడుకు ఆశిస్తున్న ఆరోగ్యాంధ్రప్రదేశ్ ఏర్పడుతుం దన్నారు. ఈ సందర్భంగా ఏలూరు డిఎస్పి కె.ఈశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు సిఐలు, ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్‌తో కేక్ కట్ చేయించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు యంహెచ్. షరీఫ్, జలవనరుల శాఖ ఇంజినీరులు ఆర్. రఘునాథ్, పోలవరం ప్రాజెక్టు ఎస్ఇ ఎన్ అర్జునరావు, ఇరిగేషన్ ఉద్యోగుల అసోషియేషన్ నాయకులు చోడగిరి శ్రీనివాస్, డిఎంహెచ్ఓ డా. సుబ్రహ్మణ్యేశ్వరి,పాల్గొన్నారు.



కేక్ తినిపిస్తున్న ఏలూరు డిఎస్పి కె. ఈశ్వరరావు. కేక్ కట్ చేస్తున్న విప్ చింతమనేని ప్రభాకర్.

ఏజెన్సీలో సా..గుతున్న వర్జీనియా పొగాకు పెంపకం



బుట్టాయగూడెం మనంన్యూస్ : పశ్చి ఏజెన్సీ ప్రాంతంలో వర్జీనియ పొగాకు తోటల సాగు ఊపందుకుంటున్నాయి. రోడ్డుపై వెళ్ళుతుంటే ఎటువైపు తిరిగి చూసిన పోలాల్లో వర్జినీయ పోగాకు తోటలే దర్శనమిస్తున్నాయి. పోగాకు తోటల్లో పని చేసేందుకు కూలీల కోసం రైతులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. పోగాకు వాణిజ్య పంట కావటతో మెట్ట ప్రాంత రైతులు లాభాలు అర్జించేం దుకు పోగాకుపై ఎక్కువ మక్కువచూపిస్తుం టారు నవంబర్ నెలాఖరు నాటికల్ల రైతులు పోగాకు తోటలు వేయటం ప్రారంభిస్తుం టారు. సాగునీటి కష్టాలు చెప్పనవసరం లేదు. జనవరి నెల మొదటివారంలో తోటలోని ఆకులు రెలిచేందుకు సిద్దం చేస్తారు.ఆరుగాలం పండించిన పోగాకు పంట ఒకనోక సమయంలో రైతులకు కాసుల వర్షం కురిపిస్తుంది అదే సమయంలో రైతులను నట్టేట ముంచుతుంటుంది. మార్కెట్ ధర ఎప్పుడు ఎల ఉంటుందో రైతులెవరికి తెలియని పరిస్థితి నెలకొంది.

అధిక మందుల వాడకం..

పోగాకు సాగు చేసే రైతులు పురుగు మందులను ఎక్కువ వాడటంతో అ ప్రబావం పంటపై పడుతుంది. పురుగు మందులు ఎక్కువుగా వాడవద్దని టుబాకో బోర్డు అదికారులు సూచించిన విధంగా రైతులు మందులు వాడాలని అధికారులు మాట వినకుండ ఎక్కువ మందులు వాడుతుంటారని అధికారుల వాదన. పురుగు మందులు వాడకుండ పొగాకును పండించటం ఎల అంటు రైతన్నల ఆవేదన. వరి పంట కోసిన పోలాల్లో పోగాకు వేయవద్దని అధికారులు చెప్పుతున్నారు. వరి కోసిన పొలాల్లో పొగాకు వేయటం వల్ల పంట దిగుబడి నాణ్యత తగ్గుతుందని శాస్రవేత్తలు సూచనలు చేస్తున్నారు.

మామూళ్ళ మత్తులో ఫారెస్ట్ అధికార సిబ్బంది..

అక్రమ పుల్లకు అడ్డుకట్ట వేయాల్సిన సంబందిత ఫారెస్ట్ అధికార సిబ్బంది అక్రమార్కులను అడ్డుకోవలసిందిపోయి దారిచూపుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. . మారుమూల ప్రాంతాల్లోని చీమ దూరని చిట్టడవుల్లో బ్యారన్‌కి పుల్లను అక్రమంగా రవాణ చేస్తు అడవులను గుల్ల చేస్తున్నారు. అక్రమ పుల్లను తోలేందుకు అడవుల్లో రహదార్లు ఏర్పాటు చేసుకుంటున్నారు. అడవుల్లో ఎటువెళ్ళీతే ఏ ఊరు చేరుకోవచ్చో సంబందిత అదికారులే అడ్డదారి చూపిస్తున్నారంటు పలువురు వాపోతున్నారు. ప్రతి ఏడాది కూడ బ్యారన్ సీజన్ వచ్చిందంటే ఫారెస్ట్ అధికారుల జేబులు నిండిపోతుంటాయనే పలువురి ఆరోపణల్లో వాస్తవం లేకపోలేదు. రైతుల వద్ద నుండి ఒక బ్యారన్‌ని వచ్చి సుమారు రూ.5 వేలు నుండి రూ.10 వేలు వసూళ్ళు చేస్తుంటారని పలువురు రైతులే ఆనోట ఈనోట చెప్పుకుంటున్నారు. అడవులను నరకటం వల్ల అ ప్రభావం ప్రకృతిపై పడుతుంది. పోగాకుని క్యూరింగ్ చేసేందుకు అడవులను కడతేరుస్తున్నారు.

దరి చేరని గిట్టుబాటు ధర..

ఆరుగాలం పండించిన రైతుకు సరైన గిట్టుబాటు ధర లేక లభించటంలేదు. కష్టానికి తగ్గట్టుగా గిట్టుబాటు ధర లేకపోవటంతో రైతన్నలు అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రతి ఏట గిట్టుబాటు ధర లేక రైతులు రోడ్డెక్కవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. పోగాకు బేళ్ళను వేలం కేంద్రానికి తీసుకువెళ్ళితే గిట్టుబాటు ధర కరువవుతుండటంతో తిరిగి వెనక్కి తీసుకురావలసి వస్తుంది. గిట్టుబాటు ధర వస్తుందనే ఆశతో రైతులు చివరి వరకు వేచి చూస్తుంటారు. పుగాకు రేట్లు పరిస్థితి ఒకో ఏడాది ఒకోలా ఉంటు అయితే అతివృష్టి లేకపోతే అనావృష్టి అన్నట్లుగా ఉంటుంది. ప్రతి ఏటా ప్రతి రైతుకు ఇది ఆనవాయితీగా మారుతుంది. గిట్టుబాటు ధర కల్పించటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమవుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోగాకు రైతులకు సరైన గిట్టుబాటు ధర అ ందించి రైతులను ఆదుకోవాలిసన అవసరం ఎంతైన ఉందని పలువురు రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత వెంకన్నను సత్కరించిన బిషప్ జయరావు



జంగారెడ్డిగూడెం, మనంన్యూస్ :ప్రతిష్ఠాత్మక డా.బిఆర్.అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత పంతగాని వెంకన్నను ఆర్‌సిఎం ఏలూరు పీఠం బిషప్ పొలిమేర జయరావు సత్కరించా రు.నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా సోమవారం దర్భగూడెం ఆర్‌సిఎం చర్చి ఆవరణలో జరిగిన నూతన సంవత్సర ప్రత్యేక ప్రార్థనల్లో బిషప్ జయరావు దివ్య బలిపూజ నిర్వహించారు.ఆనంతరం నూతన సంవత్సర కేక్‌ను కట్ చేశారు.ఈ సందర్భంగా ఇటీవల అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు పొందిన పంతగాని వెంకన్నను బిషప్ జయరావుతో పాటు క్రైస్తవ సోదరులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా బిషప్ జయరావు మాట్లాడుతూ విద్యావంతుడు కావడం ద్వారా పేదరికాన్ని జయించి నేడు నాయకత్వ లక్షాణాలతో ముదుకు సాగుతున్న వెంకన్న అభినందనీయుడని కొనియాడారు.దైవ కార్యక్రమాలకు చేయూత నందించడంతో పాటు సామాజిక సేవ చేస్తున్న వెంకన్న సేవలు మరింత విస్తృతం కావాలన్నారు.దేవ దేవుని దీవెనలు ఆయనపై నిండుగా ఉండాలని బిషప్ జయరావు దీవించారు.భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహిం చాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో కేథలిక్ ట్రైబల్ మిషన్ డైరెక్టర్ రెవ.ఫా.బందుల విజయకుమార్, ఫా.సురేష్, సంఘ పెద్దలు, క్రైస్తవ సోదరీ సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పోల్నాటి బాబ్జి నివాసంలో నూతన సంవత్సర వేడుకలు



జంగారెడ్డిగూడెం(మనం రూరల్)న్యూస్ : జంగారెడ్డిగూడెం మండలం, శ్రీనివాస పురం లో వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పోల్నాటి బాబ్జి స్వగృహం వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవరాం బాబ్జి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు వెలువెత్తాయి. స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, బిసి, ఎస్సి, ఎస్టీ ఇతర సంఘాల నాయకులు, పలువురు ప్రముఖులు, సాధారణ ప్రజలతో బాబ్జి నివాసం సందడిగా మారింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో శ్రీనివాసపురం చేరుకుని పోల్నాటి బాబ్జి కి శుభాకాంక్షలు తెలిపారు. సాదరంగా ఆహ్వానిస్తూ వారికి కృతజ్ఞతలు తెలియజేసి, తేనేటి విందును అందించారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ కుటిల రాజకీయ ప్రభుత్వానికి ఇదే ఆఖరి సంవత్సరమని, రాబోవు నూతన సంవత్సరంలో వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావ డం ఖాయమని అన్నారు. ప్రజలందరూ జగన్ రాకకోసం ఎదురు చూస్తున్నారని అయన అన్నారు. ఈ సందర్భంగా వైయస్ఆర్‌సిపి నాయకులు భారీ న్యూ ఇయర్ కేక్ ను కట్ చేశారు. కార్యక్రమంలో రాఘవరాజు ఆదివిష్ణు, చలామల శ్రీనివాస్, కనకళ్ళ ప్రసాద్, దండు నాగరాజు, భాస్కరరెడ్డి, కొయ్యే రాజారెడ్డి, పాపారావు, రాజేష్, లీలాధరరెడ్డి, జంగారెడ్డిగూడెం పట్ట ణ,రూరల్ ప్రాంతాలనుండి వందల సంఖ్యలో వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

కలెక్టర్ క్యాంపు కార్యలయంలో







కాకినాడ, మనం బ్యూరో : 2018 నూతన సంవత్సర సందర్భంగా పలువురు జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రాను సోమవారంనాడు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ను కలుసుకున్న వారిలో జిల్లా ఎస్పి విశాల్ గున్ని, జాయింట్ కలక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, ట్రైనీ కలక్టర్ ఆనంద్, అటవీ శాఖ అధికారిణి నందినీ సలా రియా, జాయింట్ కలక్టర్-2 జే.రా ధాక ష్ణమూర్తి, డిఆర్ఓ యుసి హెచ్.నాగేశ్వరరావు, బిసి కార్పొరేషన్ ఇడి ఎం.జ్యోతి, ఎడిఎంహెచ్ఓ డా. ఎం.పవన్ కుమార్, ఎస్సి కార్పొరేషన్ ఇడి డేవిడ్ రాజు, వ్యవసాయ శాఖ జేడి ప్రసాద్, డిఇఓ ఎస్.అబ్రహం, సివిల్ సప్లయిస్ డిఎం ఎ.క ష్ణారావు, డిఎఫ్ఓ ప్రసూన, ఆత్మ పిడి పద్మజ, సమాచార శాఖ ఉప సంచాలకులు ఎం.ఫ్రాన్సిస్, జిల్లా పౌరసంబందాధికారి కె.రామమోహనరావు, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ కె.శివపార్వతి తదితరులు జిల్లా కలక్టర్ను కలుసు కుని, పుష్పగుచ్చాలు అందజేసి, నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలియ జేశారు. నూతన సంవత్సర వేడుకల సందరేంగా జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా ట్రైనీ కలక్టర్ ఆనంద్తో కేక్ కట్ చేయించారు. అనంతరం ఉమా మనోవిస కేంద్రం విభిన్న ప్రతిభావంతులైన చిన్నారులకు కలక్టర్ కేక్ తినిపించి, పిల్లలకు నూతన సంవత్సర ఆశీస్సులు తెలిపారు.

నగరంలో రూ:760 కోట్ల తో స్మార్ట్ సిటీ పనులు

శాసనసభ్యులు బడేటి బుజ్జి



ఎమ్మెల్యే డేటి బుజ్జికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న మేయరు షేక్ నూర్జహాన్ పెదబాబు దంపతులు.

మనం ఏలూరు సిటీ : ఏలూరులో 760 కోట్లరూపాయల వ్యయంతో నిర్మించే స్మార్ట్ సిటీ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని శాసనసభ్యులు బడేటి బుజ్జి చెప్పారు. స్థానిక పవరుపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరిగాయి. ఏలూరు మేయరు షేక్ నూర్జహాన్, పెదబాబు దంపతులు బడేటి బుజ్జికి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో దశాబ్దాల నుండి అభివృద్ధికి నోచుకోని హేలాపురి నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడానికి ఎంపి మాగంటి బాబు, తాను, మేయరు ఎంతో కష్టపడి నిధులు మంజూరు చేయించామని ఈ పనులన్నీ త్వరలో ప్రారంభించి 2019 నాటికల్లా స్మార్ట్ సిటీగా ఏలూరు నగరాన్ని తీర్చిదిద్దుతామని బడేటి బుజ్జి చెప్పారు. ఇప్పటికే ఏలూరు నగరాన్ని 150 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేసామని మున్సిపల్ పరిధిలో 50 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేసామని మున్సిపల్ పరిధిలో 50 కోట్ల రూపాయల వ్యయంతో రోడ్డు నిర్మించినప్పటికీ ఏలూరులో ఆర్ అండ్‌బి రోడ్డు బాగా దెబ్బతిన్నాయని వాటిని కూడా త్వరలోనే నిర్మించి పూర్తి స్థాయి చక్కటి రహదారి వ్యవస్థను తీర్చిదిద్దుతామని డేటి బుజ్జి చెప్పారు. మేయరు షేక్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ ఏలూరు ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అత్యంత ప్రాధాన్యతిచ్చామని భవిష్యత్తులో పరిశుభ్రనగరంగా ఏలూరును తీర్చిదిద్ది అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పోరేషటర్లు, ప్రభృతులు పాల్గొన్నారు.

సిద్ధాంతం పిహెచ్‌సిలో కొత్తసంవత్సర వేడుకలు



పెనుగొండ మనం న్యూస్ : పెనుగొండ మండలం, సిద్ధాంతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో న్యూయిర్ వేడుకలు ఘనంగా ఆనందోత్సవాల నడుమ జరుపుకున్నారు. పిహెచ్‌సి ఛైర్మన్ కేతా సత్తిబాబు ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా పాల్గొని న్యూఇయర్ కేక్‌ను కట్‌చేసారు. ఈ సందర్భముగా సత్తిబాబు మాట్లాడుతూ ఆసుపత్రి సిబ్బంది తగు సూచనలు ఇచ్చి ఆశా కార్యకర్తలకు ఏకరూపు దుస్తులు (చీరలు) పంపిణీ చేసారు. కార్యక్రమములో డా|| మాలకొండయ్య మాట్లాడుతూ ఆసుపత్రిలో కాన్పులు జరుపుటకు సిబ్బంది అందరూ సంబందిత గ్రామాలనుండి కాన్పులకు తీసుకురావాలని కోరారు. కార్యక్రమములో ఆరోగ్య విస్తరణాధికారి కె.ఇ.ఆర్ ప్రకాష్, ఇంకా బాలామణి, హెచ్‌వీలు, హెల్త్ సూపర్‌వైజర్లు, ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

యస్.టి.యు కేలండర్ ఆవిష్కరణ



డైరీని ఆవిష్కరిస్తున్న యమ్.ఇ.ఓ సత్యప్రసాద్

కాట్రేన్‌కోన మన న్యూస్ : సోమవారంయస్.టి.యు కాట్రేన్‌కోన మండల శాఖ అధ్యక్షులు విల్ల సుధాకర్ ఆధ్వర్యంలో యమ్.పి.పి , యమ్.ఆర్.ఓ, యమ్.డి.ఓ, వివిధ ప్రముఖులుకు నూతన సంవత్సరశుభాకాంక్షలు తెలియజేయడమైనది. అనంతరము యమ్.పి.పి ఆకాశం సత్యనారాయణ మూర్తిచే యస్.టి.యు క్యాలండర్, జడ్.పి.టి.సి నాయుడు నాగేశ్వరరావు చే స్టిక్కర్ క్యాలండర్ .యమ్.ఇ.ఓ సి.హెచ్.వి.వి సత్యప్రసాద్ చే యస్.టి.యు డైరీని, జి.ఓ బుక్‌ని ఆవిష్కరించడమైనది. ఈ సంధర్భముగా యమ్.పి.పి మాట్లాడుతూ యస్.టి.యుఉపాధ్యాయులకు చేస్తున్న సేవలను కొనియాడరు.జడ్.పి.టి.సి నాగిని మాట్లాడతూ క్యాలండర్ చాలా ఉపయోగకరంగా వుంది అన్నారు. యమ్.ఇ.ఓ సత్యప్రసాద్ మాట్లాడతూ యస్.టి.యు డైరీలోను సర్వీసు విషయాలు ఉపాధ్యాయులకు చాలా ఉపయోగకరంగా ఉన్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏ.వి.ఆర్ వర్మ , విత్తనాల నరిసింహమూర్తివి.రమేష్ యమ్.యస్.యన్ రాజు , బి.ఎ స్వామి, కోంద్రుపల్లారావు, కోంద్రు శ్రీనివాసు, పి.రవికిరణ్, కె.ప్రవీణ్ కుమార్, తోరం ప్రసాద్, బి.సతీష్, శివరామకృష్ణ, డి.యస్.యన్‌మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఆహ్లాదంగా న్యూయర్ వేడుకలు



జడ్.పి.టి.సి కి శుభాకాంక్షలు తెలుపుతున్న సుధా నాగభూషణం తదితరులు

కాట్రేనికోన మనం న్యూస్ : మండల వ్యాప్తంగా 2018 ఆంగ్ల సంవత్సరాధి వేడుకలు ఘనంగా జరిగాయి. రాత్రి 12 గంటలు తరువాత నుండి అధికశాతం యువత న్యూఇయర్ శుభాకాంక్షలు చెప్పుకోవడంలో బిజిబిజిగా గడిపాయి తెల్లవారుజాము నుండి అధికారులు ప్రజా ప్రతినిధులు, ముఖ్యమైన ప్రముఖులఅందరికీ శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రజలు వారి ఇళ్ళకు క్యూకట్టారు . కాట్రేనికోన జడ్.పి.టి.సినాగిని నాగేశ్వరరావు మండల టి.డి.పి అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు, యమ్.పి.పి ఆకాశం సత్యనారాయణ మూర్తి వై.కాపా మండల కన్వీనర్ నల్లా నరిసింహమూర్తి కాట్రేన్‌కోనసర్పంచ్ యస్.ఆర్.కె లక్ష్మీకాంతరాజు తదితర ప్రముఖులకు ఆయా పార్టీ శ్రేణులు నాయకులు , కార్యకర్తలు శుభాకాంక్షలను తెలియజేశారు. కాట్రేనికోన నుండి ముమ్మిడివరం శాశనసభ్యులు దాట్లసుబ్బరాజునకు, ముమ్మిడివరం మాజీ యమ్.యల్.ఏ పొన్నాడ సతీష్, ముమ్మిడివరం నియోజకవర్గం కోఆర్డ్‌నేటర్ పితాని బాలకృష్ణ , గుర్తుల సాయి, తదితరులకు శుభాకాంక్షలుతెలిపేందుకు మండలం నుండి నాయకులు తరలి వెల్లారు. అదేవిధంగాకాట్రేనికోన సిద్ధార్థ డిగ్రీ కళాశాల, విజయ జూనియర్ కళాశాలల్లో నూతన సంవత్సర వేడుకులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులంతా ఉత్సాహంతో వేడుకులలో పాల్గొని కేకును కట్‌చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు విత్తనాల బుజ్జి, పాకలపాటి రవీన్,పృధ్వీరాజ్, ఆకాశం శ్రీనివాస్, చెల్లి సురేష్ మీరా సాహెబ్ అంబేద్కర్, బొక్కా సత్యనారాయణ, కొప్పిశెట్టి ఓమన మూర్తి, కముజు సర్వేష్, సాపే సూర్యప్రకాష్, కాశీ హనుమంతరావు, పెయ్యల సత్యనారాయణ, కోటిపల్లి సత్యనారాయణ , బొక్కా చిన్నా, గెద్దాడ శ్రీను , సూరిబాబు, తదితరులు శుభాకాంక్షలు తెలిపినవారిలో వున్నారు.

దినఫలం (జనవరి 2)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. దేవాలయాల సందర్శనకు అవకాశం ఉంది. కొత్త సంవత్సరం బాగానే మొదలవుతుంది. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపం చేస్తారు.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఉద్యోగంలో కొత్త బాధ్యతలు మీద పడతాయి.శని, గురు గ్రహాలు ప్రతికూలంగా ఉండడం వల్ల ప్రతి పనీ ఆలస్యంగా పూర్తవుతుంటుంది.వృత్తి ఉద్యోగాల్లో పరిస్థితులు అనుకూలంగానే ఉంటాయికానీ,ఇంటిపరిస్థితులేప్రతికూలంగా ఉంటాయి.

మిధునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1.2. 3)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమలు ఫలిస్తాయి. పెళ్లి కుదిరే అవకాశం ఉంది. సమీప బంధువులొకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. పనులలో ఆటంకాలు ఎదురవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. స్థాన చలనానికి అవకాశం ఉంది. ఆదాయం బాగానే ఉంటుంది. స్నేహితుల మీద డబ్బులు ఖర్చులు చేస్తారు. బంధువులు ముఖం చాటేస్తారు. మీ ఆరోగ్యం నిలకడగానే ఉంటుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

కొత్త సంవత్సరం కొన్ని ప్రతికూలతలతో ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. ఇంటా బయటా ఒత్తిడి పెరుగుతుంది. తోబుట్టువులతో విభేదాలు తలెత్తవచ్చు. విందులు వినోదాల్లో పాల్గొంటారు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

కొత్త సంవత్సర ప్రారంభం బాగానే ఉంటుంది. ఆదాయం పెరుగుతుంది. అయితే ఖర్చులు పెరుగుతాయి. కోర్టు కేసులు పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఇంట్లో ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

కొత్త సంవత్సరం ఫలితాలు మిశ్రమంగా ఉన్నాయి. ఇంట్లో పిల్లలతో కాలక్షేపం చేస్తారు. ఇల్లు కొనాలనే ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగంలో బదిలీ సూచనలున్నాయి. బాధ్యతలు పెరుగుతాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

కొత్త సంవత్సరంలో బంధుమిత్రులతో శుభ కార్యాల్లో పాల్గొంటారు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ఆదాయానికి మించి ఖర్చు పెరుగుతుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారు. మానసిక ప్రశాంతత తగ్గుతుంది.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ఇల్లు మారే సూచనలున్నాయి. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ట 1,2)

కొత్త ఏడాది బాగానే ప్రారంభం అవుతుంది. నచ్చిన ఉద్యోగానికి మారతారు. ఖర్చులు ఆదాయంతో పోటీపడతాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టే అవకాశం ఉంది. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి.

కుంభం (ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)

కొత్త సంవత్సరం బాగానే అనుకూలంగానే ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి ఢోకా ఉండదు. ప్రమోషన్ రావొచ్చు. పెళ్లి బాజాలు మోగుతాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. వ్యాపారం లేదా స్వయం ఉపాధిలో ఉన్నవారికి ఇది అనుకూల సమయం. ఉద్యోగులకు ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

అర్హులకు పట్టాలు ఎందుకి ఇవ్వలేదు

ఎమ్మెల్యే కారును అడ్డుకున్న బాధితులు

గోపాలపురం, అర్హులకు పట్టాలు మంజూరు చేయకుండా పార్టీపరంగా పట్టాలు మంజూరు చేసారంటూ గోపాలపురం పెద్దగూడెం గ్రామస్తులు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావును నిలదీసారు. గుడ్డిగూడెంలో రైతులచే పట్టిన నిరసన కార్యక్రమానికి వెళుతున్న ఎమ్మెల్యేను సోమవారం మహిళలు కారు నిలుపుదల చేసి ఎమ్మెల్యే వద్ద నిరసన వ్యక్తం చేసారు. గ్రామంలో గత అయిదు సంవత్సరాలుగా పాకలు వేసుకుని నివాసం ఉంటున్నా పట్టాలు ఎందుకు మంజూరు చేయలేదుని మహిళలు నిలదీసారు. గత ఏడాది ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో



గోపాలపురం ఇందిరమ్మ కాలనీ వద్ద ఎమ్మెల్యేకారును నిలుపుదల చేసి ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితులు

సుమారు 7 ఇళ్లు అగ్నికి ఆహుతి అయిన బాధితులకు ఇంటి స్థలాలు ఎందుకు కేటాయించలేదని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టాలు మంజూరు చేయంలో స్థానిక నాయకుల ప్రమేయంలోనే చేయడం జరిగిందన్నారు. అయితే పాకలు వేసుకుని జీవిస్తున్న వారిని అక్క నుంచి తొలగించాలని ఎప్పుడూ అధికారులకు సూచించలేదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా ఇళ్ల పట్టాలు మంజూరు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో మహిళలు శాంతించారు. ఈయన వెంట జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ఈలి శరత్‌బాబు, మండలపార్టీ కార్యదర్శి ముప్పిడి అశోక్‌కుమార్, బీసీ సెల్ అధ్యక్షులు జామి సూర్యచంద్రం బాధితులు పాల్గొన్నారు.

రెచ్చిపోతున్న పందెం రాయుళ్లు

కామవరపుకోట, మనంన్యూస్ : కామవరపుకోట మండలం, ఉప్పాలపాడు పంచాయితీ గొల్లగూడెం గ్రామం సమీపంలోని చెరువులో జోరుగా కోడి పందాలు జరుగుతున్నాయి.సంక్రాంతి కి నెల రోజుల ముందు నుండే పందాలు ఊపందుకున్నాయి.పరిసర ప్రాంత పొలం రైతులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పందెం రాయుళ్లు లెక్కచేయడం లేదు. మా పొలాల పక్కనే కోడి పందాలు జరుగుతున్నాయి సారూ..అంటూ ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసిన పోలీలు పటించుకోవడం లేదంటూ రైతులు ఆరోపిస్తున్నారు. ఈ పందాల



నిర్వాహకులకు రోజుకి రూ.30 వేల నుండి రూ.50 వరలకు ఆదాయం లభిస్తుంది. పరిసర ప్రాంతాలలో కూలి పనిచేసుకునే అమాయకుల నుండి వేలకి వేలు దండుకుంటున్నారు.కత్తులు



కట్టేవారికి రోజుకి రూ.5 వేలు వరకు ఆదాయం లభిస్తుంది. ఇదే అదనుగా కూతవేటు దూరంలో పేకాట,గుండాటలు కూడ ప్రారంభించారు. పోలీసులు వెంటనే స్పందించి ఈ ప్రాంతంలో పందాలు అరికట్టాలని రైతులు కోరుతున్నారు.

తెల్లం బాలరాజు కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వైసిపి నాయకులు



జీలుగుమిల్లి, మనం న్యూస్ : పోలవరం మాజీ ఎంఎల్ఏ,వైసిపి రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు తెల్లబాలరాజు మండల ప్రజలు,నాయకులు ,కార్యకర్తలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు.సోమవారం ఉదయం వైసిపి మండల అధ్యక్షుడు గూడవల్లి శ్రీనివాసరావు, మండల నాయకులు బాలరాజు స్వగ్రామం ఆయన నివాసానికి వెళ్ళి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు.ఈ సందర్బంగా నాయకులు, కార్యకర్తలు అందరికీ నూతన సంవత్సరంలో మంచి జరగాలని, కార్యకర్తల కుటుంబ సభ్యులకు మరియు శ్రేయోభిలాషులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. మండలం నుండి పసుపులేటి సత్తిబాబు,బేతి దుర్గారావు,బొమ్మసాని శివ,సోమగాని శివ,సత్యనారాయణ తదితరులు బాలరాజు కి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.నూతనసంవత్సర

వేడుకలు ఘనంగా జరుపుకున్న యువత:

మండల కేంద్రమైన జీలుగుమిల్లి, దర్బగూడెం,ములగలంపల్లి, కామయ్యపాలెం, రాచన్నగూడెం, స్వర్ణవారిగూడెం మొదలైన గ్రామాలలో యువకులు నూతనసంవత్సర వేడుకలు ఘనం గా జరుపుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి 12 గంటలు దాటగానే ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ,జాతీయ రహదారిపై వాహనదారులకు కూడా శుభాకాంక్షలు తెలిపారు.అలాగే మండలం లోని క్రైస్తవులందరూ తమ తమ ఆలయాల్లో పాల్గొని ప్రార్ధనలు చేశారు. జీలుగుమిల్లి లోని గ్రేస్ మందిర్,సిఎస్ఐ చర్చి లో పాస్టర్లు ప్రత్యేక ప్రార్ధనలు చేసి సంఘ సభ్యులందరికి శుభాకాంక్షలు తెలిపారు.

చైర్మన్ శివలక్ష్మికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు



జంగారెడ్డిగూడెం, మనంన్యూస్ :నూతన సంవత్సరం సందర్భంగా జంగారెడ్డిగూడెం పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మికి పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, మున్సిపల్ కమీషనర్, మున్సిపల్ అధికారులు, వర్కర్లు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మహిళసంఘం వారు, పట్టణ ప్రజలు చైర్‌పర్సన్ ఇంటి వద్ద కలిసి పుష్పగుచ్ఛం ఇస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

దాసరి శేషు కు కొత్త సంవత్సరశుభాకాంక్షలు

జంగారెడ్డిగూడెం, మనంన్యూస్ : నూతన సంవత్సరం సందర్బంగా రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్, టిడిపి నాయకుడు దాసరి శేషు కు పలువురు న్యూఇయర్ శుభాకాంక్షలను అందించారు. జంగారెడ్డిగూడెం వార్డు కౌన్సిలర్లు, శ్రీనివాసపురం, తిరుమలాపురం,కామవరపుకోట, ద్వారకతిరుమల మండలం ప్రాంత ప్రజలు, అధికారులు అనేకమంది శేషు కు శుభాకాంక్షలు అందించారు. దళితనాయకులు, విశ్వబ్రహ్మణ సంఘం, వేలమసంఘం, రజక సంఘంవారుభారీఎత్తుననూతనసంవత్సరు తెలిపారు.

గుర్తుతెలియని వృద్దుడు మృతి

మనం ఏలూరు సిటీ : రోడ్డుప్రక్కన వృద్దుడు అనుమానస్పదంగా మృతిచెంది పడివున్న ఘటన నగరంలో చోటు చేసుకుంది. 1వ పట్టణ ఎస్సై రామకోటేశ్వరావు కథనం ప్రకారం ఏలూరు బావిశెట్టివారిపేట ప్రాంతంలోగల కోడేలు వంత్తెన ప్రక్కన ఓ వృద్దుడు మృతి చెందిన పడియున్నాడు. ఇతని వయస్సు సుమారు 60 సంవత్సరాలుగా పోలీసులు భావిస్తున్నారు. నూతన సంవత్సర వేడుకల్లోపూటుగామద్యంసేవించి అపస్మారకస్థితిలోకి వెళ్ళి మృతిచెంది ఉంటాడని పోలీసులు ప్రాధమిక నిర్ధారణకు వచ్చారు. అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

పిఠాపురం, మనం న్యూస్ : పిఠాపురం పట్టణ, మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి నుంచి నూతన సంవత్సర వేడుక సందడి నెలకొంది. రాత్రి 12 గంటలకు నూతన సంవత్సరంలోనికి అడుపెట్టగానే పట్టణం, గ్రామాలల్లో యువకులు, మహిళలు, ప్రజలు ఉత్సాహాభరితంగా ఒకరిని ఒకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కేక్‌లు కట్ చేసి మోటర్ సైకిళ్లపై యువకులు ర్యాలీ నిర్వహించారు. పిఠాపురం పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఎస్‌వీఎస్ఎన్.వర్మ నూతన సంవత్సర కేక్ కట్ చేశారు. నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, మహిళలు, వివిధ సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, అభిమానులు అధికంగా తరలివచ్చి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వర్మకు బోకేలు అందజేసి పూలమాలతో ముంచెత్తారు. స్థానిక సీతయ్యగారితోటలోని వైఎస్సార్



పిఠాపురంలో ఎమ్మెల్యే వర్మకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. వైఎస్సార్ కాం పార్టీ నియోజక వర్గ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు కేక్ కట్ చేశారు. అధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు దొరబాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత కొప్పన మోహనరావు స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు సందడిగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పన కేక్ కట్ చేశారు. పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. విరవ గ్రామంలో మాజీ ఎంపీపీ, వైఎస్సార్ సీపీ నేత కురుమళ్ల రాంబాబు, సీతారామపురంలోని పిఠాపురం మున్సిపల్ చైర్మన్ కరణం చిన్నారావు, గుడా డైరెక్టర్ పిల్లి రవి, పాదగయ ట్రస్టుబోర్డు చైర్మన్ కొండేపూడి సూర్యప్రకాష్, మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ గండేపల్లి బాబిలకు పలువురు అధికారులు, నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. పిఠాపురం 12వ అదనపు జిల్లా జడ్జి లక్ష్మీనరసింహారెడ్డి, సీనియర్ సివిల్ జడ్జి డి.అమ్మన్నరాజా, జూనియర్ సివిల్ జడ్జి కె.హరిబాబులను అధికారులు, న్యాయవాదులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు శుభాకాంక్షలు తెలిపేవారితో సందడి నెలకొంది.

ప్రజలు సుఖశాంతులతో జీవించాలి..ఎమ్మెల్యే శ్రీనివాస్

బుట్టాయగూడెం : మనంన్యూస్‌నూతన సంవత్సరంలో ప్రజలందరు పిల్లాపాపలుతో పాడిపంటలు సుఖశాంతులతో జీవించాలని శాసనసభ ఎస్టీ కమిటి చైర్మన్, ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్ ఆకాంక్షించారు. నూతన సంవత్సరం సందర్భంగా రాజనగరంలోని ఆయన స్వగృహం వద్ద సోమవారం ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల ముఖ్యనాయకులు ఎమ్మెల్యే శ్రీనివాస్‌కి పుష్పగుచ్చాలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మోగపర్తి సోంబాబు, ఏఎంసీ చైర్మన్ పారేపల్లి



ఎమ్మెల్యే శ్రీనివాస్‌కి పుష్పగచ్ఛాలతో నూతన శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి నాయకులు.

రామారావు, మట్ట సత్తిపండు, కోర్స వెంక టేశ్వరరావు, చందు, మాజీ ఎంపీటీసీ కోమటి వీర్రాజు, నియోజకవర్గంలోని నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, ఉన్నత అధికారులు తరలివచ్చా రు.జన్మభూమి మా ఊరుని విజయవంతం చేయండి.. ఎమ్మెల్యే శ్రీనివాస్‌రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్టీ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 2వ నుండి జరిగే జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో రావాలని కోరారు.

మట్టా సేవలు ఆదర్శనీయం

జంగారెడ్డిగూడెం, మనంన్యూస్ :తన చుట్టూ ఉన్న సాటివారి ఇబ్బందిని కొంత వరకైనా తీర్చగలనన్న ఆలోచన నుండి సేవరూపంలో సహాయం అందించే సద్గుణం మట్టా వెంకటేశ్వరరావు



అందిస్తూ మట్టా చేస్తున్న కార్యక్రమం లక్కవరం గౌరవాన్ని పెంచిందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్‌పిపి స్పెషల్ పాఠశాల

వ్యక్తిత్వంలోని ఆదర్శమని రోటరీ అసిస్టెంట్ గవర్నర్ కెఎల్ఎన్ ధనకుమార్ అన్నారు.మండలంలోని లక్కవరం గ్రామ మాజీ సర్పంచ్ మధురకవి మట్టా వెంకటేశ్వరరావు తమ తల్లిదండ్రులు స్వర్గీయ మట్టా జగన్నాధం, సన్యాసమ్మ జ్ఞాపకార్ధం మట్టా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తమ ద్రవ్య సహాయంతో గ్రామంలోని వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతులను గుర్తించి చలి నుండి రక్షణగా దుప్పట్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు.పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ధనకుమార్ మట్టాసేవలు అవసరమైన సమాయాలలో ఆ పన్నులకు అండగా నిలిచేలా ఉన్నాయని స్ఫూర్తివంతమైన మట్టా సేవలు ఆదర్శమని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కొదమ మేరీ సరోజిని పాల్గొని నూతన సంవత్సర వేడుకలు, ఆడంబరాలకు దూరంగా ఎంతో మంది నిరుపేదలకు సహాకారానిన ప్రధానోపాధ్యాయురాలు ఆర్‌వీఎన్ మూర్తి తమ సహాకారాన్ని అందించారు.రోటరీ అధ్యక్ష కార్యదర్శులు చల్లారి మాణిక్యాలరావు, జవ్వాజి ఉమా వెంకటేష్ స్థానికులు కొదమ లక్ష్మయ్య, వృద్ధులు పాల్గొన్నారు.



మట్టాకు సత్కారం :

రోటరీ ఈ సందర్భంగా మట్టా వెంకటేశ్వరరావును, ఉత్తమ పంచాయితీగా ఎంపికయిన లక్కవరం గ్రామసర్పంచ్ కొదమ మేరీ సరోజినిని సత్కరించారు.మట్టా చారిటబుల్ ట్రస్ట్ నుండి సర్పంచ్ సరోజిని, సామాజిక సేవా ప్రతినిధిగా ధనకుమార్ రోటరీ అధ్యక్షుడు చల్లారి మాణిక్యాలరావును మట్టా వెంకటేశ్వరరావు సత్కరించారు.

ఘనంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

మొగల్తూరు, మనం న్యూస్ : మోళ్ళపర్రు కనకదుర్గబీచ్‌లో వేంచేసియున్న షిర్డి సాయిబాబా ఆలయ 8వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా బాబాకు అలంకరణ అర్చన కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం గణపతి హోమం పుణ్యావచనం వాస్తు పూజ పంచామృత పల్లరసములలో బాబాకు అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్న ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అఖండ అన్న సమారాధనలో వేలదిగా భక్తులు పాల్గొని స్వామివారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

నడివీధి ముత్యాలమ్మ గ్రామోత్సవం

మొగల్తూరు, మనం న్యూస్ ః మొగల్తూరు గ్రామ దేవత నడివీధి ముత్యాలమ్మ అమ్మవారిని గ్రామోత్సవం చేయిస్తున్నారు. ప్రతి ఏటా సంక్రాంతి సమయంలో అమ్మవారి జాతర నిర్వహిస్తున్నారు. జాతర ముందుగా గ్రామంలోని ప్రతి ఇంటికి అమ్మవారిని తీసుకెళ్ళి పసుపు కుంకుమలతో పూజలు చేయించడం ఆనవాయితీ. ఈ నెల 17వ తేదీన అమ్మవారి జాతర మహోత్సవాన్ని నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాటు చేసారు.

మంత్రి పితాని పర్యటన

ఏలూరు మనం న్యూస్ : రాష్ట్ర ఉపాధికల్పనా, కార్మిక సంక్షేమ శాఖా మంత్రి పితాని సత్యనారాయణ ఈనెల 2వ తేదీ మంగళవారం జిల్లాలో నిర్వహించే 5వ విడత జన్మభూమి మాఊరు కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉదయం 10 గంటలకు తణుకు మున్సి పాల్టీలో, మధ్యాహ్నం 12.30 గంటలకు పెనుగొండ మండలం దొంగరావి పాలెం, మధ్యాహ్నం 1.30 గంటలకు పెనుగొండ మండలం సిద్ధాంతం, మధ్యాహ్నం 2 గంటలకు పెనుగొండ మండలం రామన్నపాలెం గ్రామాల్లో, సాయంత్రము 4 గంటలకు పెనుమంట్ర మండలం సోమరాజు ఇల్లిందలపర్రు, సాయంత్రం 5 గంటలకు మల్లిపూడి, 6 గంటలకు జుత్తిగ గ్రామాలలో నిర్వహించే జన్మభూమిమాఊరు కార్యక్రమంలో పాల్గొంటారు.

నూతన సంవత్సరంలో ప్రత్యేక పార్ధనలు



కామవరపుకోట (మనంన్యూస్) నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల క్రైస్తవ దేవాలయాలలో ప్రత్యేక ప్రార్ధనలు, ప్రత్యేక పూజలు చేశారు.ప్రజలంతా సుఖ సంతోషాలతో,ఆరోగ్యాలతో,పాడి పంటలతో ఉండాలని రాష్ట్ర మంతా సస్య శామలంగా వుండాలంటూ ప్రార్ధనలు నిర్వహించారు.ఏసుక్రీస్తు ఆశీస్సులు అందరికీ వుండాలని ప్రార్ధనలు చేశారు.క్రిస్మస్ సందర్భంగా మేరిమాత ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా అన్నసమారాధన కార్యక్రమం కూడా నిర్వహించారు.

అష్టకష్టాలు పడుతున్న పింఛను దారులు



కామవరపుకోట, మనంన్యూస్ :టి.నర్సాపురం మండలం మల్లుకుంట గ్రామంలో ఫించను దారులకు అధికారులు చుక్కలు చూపిస్తున్నారు. ఫించను దారురాలు కందుల బుల్లెమ్మ మాట్లాడుతూ ఫించను డబ్బులకు వెళ్ళితే వేలిముద్రలు పడటం లేదంటూ, కళ్ళు చెక్ చేయాలి మీ సేవకి వెళ్ళి మార్పించుకోండి అంటూ పంపిచేస్తున్నారంటూ వాపోతున్నారు. ఎక్కడి వెళ్ళాలో తెలియక వెళ్ళినా ఇ సేవా కేద్రాల వద్ద ఎవరూ పట్టించుకోవడం లేదంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మేము అర్హులమైతే ఫించన్లు ఇవ్వండి లేకపోతే మానేయండి అంటూ వృద్దులు వాపోతున్నారు. దీనిపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఫించన్ దారులు కోరుకుంటున్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు

ఎస్‌బిఐ ఆర్‌ఎం నరసింహమూర్తి

అమలాపురం మనం న్యూస్: స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని ఆ బ్యాంకు అమలాపురం రీజనల్ మేనేజర్ వేమూరి నరసింహమూర్తి అన్నారు. ఎస్‌బిఐ అమలాపురం రీజనల్ కార్యాలయ వారి ఆధ్వర్యంలో 12 కొత్త ఎటిఎంలు అమలాపురం రీజియన్ పరిధిలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆర్‌ఎం నరసింహమూర్తి మాట్లాడుతూ ఖాతాదారులందరి సౌకర్యం నిమిత్తం జన సమర్ధత కలిగిన ప్రాంతాలలో ఈ ఎటిఎంలను ఏర్పాటు చేసామని, వీటిని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం బ్రాంచి చీఫ్ మేనేజర్ జి.వి.సుబ్బారావు, ఆర్‌బివో చీఎ మేనేజర్లు బి.సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎస్.వి.సత్యనారాయణ, సి.రమేష్‌బాబు, అమలాపురం బ్రాంచి మేనేజర్ రామకృష్ణ, ఎటిఎం ఛానల్ మేనేజర్ కె.ఇ.ప్రేమానంద్, ఇతర బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ కాలాపానీ అని పిలిచే జైలు ఏది?

1. తూర్పు దేశాల్లో విప్లవ ప్రతీక అని ఎంఎన్ రాయ్‌ని ప్రశంసించిందెవరు?
1) స్టాలిన్ 2) లెనిన్
3) మావోట్సేటుంగ్ 4) చౌఎన్‌లై
2. రాజకీయాల్లో జోక్యం కల్పించుకున్న తొలి సిక్కు మత గురువు ఎవరు?
1) గురు తేజ్‌బహదూర్
2) గురు అంగద్ 3) గురు అర్జున్‌సింగ్
4) గురు గోవింద్‌సింగ్
3. కిందివాటిలో సరైన జత ఏది?
1) సర్ విలియం స్లీమన్ - థగ్గులను అణిచివేశాడు
2) కాంప్‌బెల్ - పాలెగాళ్లను అణిచివేశాడు
3) సర్ థామస్ హిస్లాప్ - పిండారులను అణిచి వేశాడు
4) పైవన్నీ సరైనవే
4. కలకత్తాలో టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌ను వైస్రాయ్ రిప్పన్ కాలంలో ఏ సంవత్సరంలో స్థాపించారు?
1) 1881 2) 1882
3) 1883 4) 1884
5. ఆర్కాట్‌ను రాబర్ట్ క్లైవ్ ఏ సంవత్సరంలో ఆక్రమించాడు?
1) 1752 2) 1754
3) 1756 4) 1757
6. గ్రంథాలయ గాంధీ అని ఎవరిని పిలిచేవారు?
1) బసవరాజు అప్పారావు
2) వెలగా వెంకటప్పయ్య
3) రావిచెట్టు రంగారావు
4) చెన్నాప్రగడ భానుమూర్తి
7. 1901లో వ్యవసాయదారులకు రుణాలు ఇవ్వడానికి వ్యవసాయ బ్యాంక్ స్థాపించాలని సూచించిన కమిటీ ఏది?
1) సర్ జేమ్స్ లయల్ కమిటీ
2) సర్ రిచర్డ్ స్ట్రాచీ కమిటీ
3) సర్ ఆంథోనీ మాక్‌డోనాల్డ్ కమిటీ
4) సర్ జాన్ ఉడ్ కమిటీ
8. రేడియో అన్నయ్య అని ఎవరిని పిలిచేవారు?
1) మాదాల వీరభద్రరావు
2) చిలుకూరి వీరభద్రరావు
3) న్యాయపతి రాఘవరావు
4) వెన్నెలకంటి రాఘవయ్య
9. భారత జాతీయ సైన్స్ కాంగ్రెస్‌ను కలకత్తాలో ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1908 2) 1910
3) 1912 4) 1914
10. స్వదేశీ సంస్థానాల రాజులకు వ్యక్తులను దత్తత తీసుకునే హక్కును బ్రిటిషర్లు ఏ సంవత్సరంలో కల్పించారు?
1) 1858 2) 1859
3) 1860 4) 1861
11. అఖిల భారత అభ్యుదయ రచయితల సంఘం తొలి సమావేశం (1943) తాపీ ధర్మారావు అధ్యక్షతన ఎక్కడ నిర్వహించారు?
1) తెనాలి 2) నూజివీడు
3) ప్రొద్దుటూరు 4) నంద్యాల
12. 1929లో నవజీవన్ ట్రస్ట్‌ను గాంధీజీ ఏ ప్రాంతంలో ఏర్పాటు చేశారు?
1) అహ్మదాబాద్ 2) చంపారన్
3) ఎరవాడ 4) పోర్‌బందర్
13. రజనీగంధ కవితా సంకలనం రాసినవారెవరు?
1) కాత్యాయనీ విద్మహే 2) వోల్గా
3) రాచపాళెం చంద్రశేఖరరెడ్డి
4) పాపినేని శివశంకర్
14. బ్రిటిషర్లకు వ్యతిరేకంగా ఖిల్లులు ఎవరి నాయకత్వంలో తిరుగుబాటు చేశారు?
1) సామ్ బిసాయ్ 2) సేవారాం
3) చిత్తర్‌సింగ్ 4) కన్హు
15. 1935లో భారత చరిత్ర కాంగ్రెస్ తొలి సమావేశం ఎక్కడ నిర్వహించారు?
1) పుణె 2) నాగ్‌పూర్
3) కటక్ 4) వారణాసి
16. 1921 ఫిబ్రవరి 8న సంస్థానాధీశుల మండలిని ఢిల్లీలో ప్రారంభించిందెవరు?
1) ఐదో జార్జి 2) ఆరో జార్జి
3) డ్యూక్ ఆఫ్ కానాట్
4) ప్రిన్స్ ఆఫ్ వేల్స్
17. ఖైదీల సౌకర్యాల కోసం 64 రోజులు దీక్ష చేసిన జతిన్‌దాస్ ఏ తేదీన మరణించారు?
1) 1928 మార్చి 23
2) 1928 ఏప్రిల్ 16
3) 1929 సెప్టెంబర్ 13
4) 1929 డిసెంబర్ 13
18. సర్వోదయ ఉద్యమం నాయకుడెవరు?
1) మినూమసానీ
2) జయప్రకాశ్ నారాయణ్
3) అచ్యుత్ పట్వర్ధన్
4) ఎంఎన్ రాయ్
19. 1932లో ఆంధ్రలో బీఏ ఉత్తీర్ణులైన తొలి మహిళ ఎవరు?
1) పొణకా కనకమ్మ
2) ఆచంట రుక్మిణి లక్ష్మీపతి
3) డొక్క సీతమ్మ
4) న్యాయపతి కామేశ్వరి
20. కిందివాటిలో సరైన జత ఏది?
1) రాజేంద్ర సింహజీ - ఆపరేషన్ పోలో
2) బట్లర్ కమిటీ - 1927
3) సూర్యసేన్ - మాస్టర్ దా
4) పైవన్నీ సరైనవే
21. అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయ నిర్మాణం ఏ సంవత్సరంలో పూర్తయింది?
1) 1601 2) 1602
3) 1604 4) 1606
22. నిజాం రాజ్యం (హైదరాబాద్)లోకి ఆయుధాలను చేరవేసిన సిడ్నీ కాటన్ ఏ దేశస్తుడు?
1) జర్మనీ 2) ఆస్ట్రేలియా
3) ఇటలీ 4) పోర్చుగల్
23. రంగేలీరాజా అని ఏ మొగల్ రాజును పిలిచేవారు?
1) రెండో అక్బర్ 2) షా ఆలం
3) మహ్మద్ షా
4) రెండో బహదూర్‌షా
24. కార్మిక సంఘాలతో వామపక్షాన్ని రూపొందించడానికి భారత్ వచ్చిన బ్రిటిషర్ ఎవరు?
1) జార్జి రస్సెల్ 2) జార్జి ఎలిజన్
3) సర్ స్టాఫర్డ్ క్రిప్స్
4) ఎ.వి. అలెగ్జాండర్
25. ప్లాసీ యుద్ధం (1757) సమయంలో బెంగాల్ గవర్నర్ ఎవరు?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

హిస్టరీ

1) రాబర్ట్ క్లైవ్ 2) కార్టియర్
3) డ్రేక్ 4) వారన్ హేస్టింగ్స్
26. గాంధీజీ.. సబర్మతి ఆశ్రమం నుంచి ఎన్ని రోజులు యాత్ర నిర్వహించి, దండిలో ఉప్పు చట్టాలను ఉల్లంఘించారు?
1) 21 2) 23 3) 24 4) 26
27. ఏఐసీసీకి ఎన్నికైన తొలి తెలుగు మహిళ ఎవరు?
1) ప్రొణకా కనకమ్మ
2) భారతీదేవి రంగా
3) దువ్వూరి సుబ్బమ్మ
4) దుర్గాబాయి దేశ్‌ముఖ్
28. కిందివాటిలో సరైన జత ఏది?
1) లాండ్ హోల్డర్స్ సొసైటీ - కలకత్తా
2) రామకృష్ణ మిషన్ - బేలూరు
3) గేట్‌వే ఆఫ్ ఇండియా - బొంబాయి
4) పైవన్నీ సరైనవే
29. లీడర్ పత్రిక స్థాపకుడెవరు?
1) డబ్ల్యూసీ బెనర్జీ
2) మదన్‌మోహన్ మాలవ్య
3) విఠల్‌బాయ్ పటేల్
4) మహ్మద్ ఇక్బాల్
30. నిషాన్- ఎ-పాకిస్తాన్ బిరుదు పొందిన ఏకైక భారతీయుడెవరు?
1) మహాత్మాగాంధీ 2) జె.బి.కృపలానీ
3) చరణ్‌సింగ్ 4) మొరార్జీ దేశాయ్
31. రెగ్యులేటింగ్ చట్టం - 1773 ప్రకారం భారత్‌లో ఈస్టిండియా కంపెనీ వ్యాపారం ఎన్ని ఏళ్లకు పరిమితం చేశారు?
1) 15 2) 20 3) 25 4) 30
32. కిందివాటిలో చివరగా జరిగిన చారిత్రక సంఘటన ఏది?
1) మీర్ ఉస్మాన్ అలీఖాన్ లొంగుబాటు
2) గోవా విముక్తికి ఆపరేషన్ విజయ్ నిర్వహణ
3) అల్లూరి సీతారామరాజు మరణం
4) క్రిప్స్ రాయబారం
33. సర్వెంట్స్ ఆఫ్ ద పీపుల్ సొసైటీ స్థాపకుడెవరు?
1) లాలాలజపతిరాయ్
2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) జార్జియాల్ 4) గోపాలకృష్ణ గోఖలే
34. రవీంద్రనాథ్ ఠాగూర్ గీతాంజలి గ్రంథాన్ని బెంగాలీ భాషలో ఏ సంవత్సరంలో ముద్రించారు?
1) 1910 2) 1911
3) 1912 4) 1913
35. మహాత్మాగాంధీ తన ఐదో కుమారుడిగా ఎవరిని ప్రకటించారు?
1) ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్
2) జి.డి.బిర్లా 3) పొట్టి శ్రీరాములు
4) జమ్నాలాల్ బజాజ్
36. హిందూ, ముస్లిం వాస్తు శైలిలో నిర్మించిన నిర్మాణం ఏది?
1) విఠలాలయం 2) పద్మమహల్
3) ముత్యాలశాల 4) బులంద దర్వాజా
37. 1914లో కలకత్తాలో నిర్వహించిన తొలి భారతీయ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడెవరు?
1) శాంతిస్వరూప్ భట్నాగర్
2) జమ్నాలాల్ బజాజ్
3) ప్రఫుల్ల చంద్రరాయ్
4) అశుతోష్ ముఖర్జీ
38. షాజహాన్ పాలనా కాలంలో భారత్‌ను సందర్శించిన ఇటలీ యాత్రికుడెవరు?
1) నికోలాయ్ మనుక్సి
2) ట్రావెర్నియర్ 3) బెర్నియర్
4) నికోలోకోంటి
39. లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ జయంతిని అక్టోబర్ 11ను ఏ పేరుతో నిర్వహిస్తారు?
1) కుష్టువ్యాధి నిర్మూలన దినోత్సవం
2) జాతీయ సమైక్యత దినోత్సవం
3) ప్రజాస్వామ్య పరిరక్షణ దినం
4) కిసాన్ దినోత్సవం
40. బిపిన్ చంద్రపాల్ రాజకీయ గురువు ఎవరు?
1) బాలగంగాధర్ తిలక్
2) మహదేవ గోవింద రనడే
3) డబ్ల్యూసీ బెనర్జీ
4) సురేంద్రనాథ్ బెనర్జీ
41. భరత ఖండంబు చక్కని పాడియావు.. అనే దేశభక్తి గేయాన్ని రాసిందెవరు?
1) కాశీనాథుని నాగేశ్వరరావు
2) చిలకమర్తి లక్ష్మీనరసింహం
3) రాయప్రోలు సుబ్బారావు
4) గురజాడ అప్పారావు
42. భారతదేశంలో మొదటి మహిళా న్యాయవాది ఎవరు?
1) లీలా శాంసన్ 2) టి.మీనాకుమారి
3) దుర్గాబాయి దేశ్‌ముఖ్
4) కార్నేలియా సోరాబ్జీ
43. నేతాజీ బోస్.. విమాన దుర్ఘటనలో తైపీ ప్రాంతంలో ఏ తేదీన అదృశ్యమయ్యారు?
1) 1946 ఆగస్టు 18
2) 1945 అక్టోబర్ 18
3) 1945 ఆగస్టు 18
4) 1946 నవంబర్ 16
44. తొలి తెలుగు పత్రిక సత్యదూత ఎక్కడ ప్రచురించారు?
1) మద్రాస్ 2) బెంగళూరు
3) బళ్లారి 4) కోయంబత్తూరు
45. హైదరాబాద్ రాజ్యంలో కామ్రేడ్స్ అసోసియేషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1939 2) 1941
3) 1943 4) 1944
46. దేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ జయంతిని డిసెంబర్ 3న ఏ దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించారు?
1) యోగా దినోత్సవం
2) అమరవీరుల సంస్మరణ దినోత్సవం
3) కార్మిక దినోత్సవం
4) వ్యవసాయ విద్యా దినోత్సవం
49. సైనికత్వం, సామ్రాజ్యవాదం.. పెట్టుబడిదారీ వ్యవస్థకు జన్మించిన కవల పిల్లలు అని అన్నదెవరు?
1) బిపిన్ చంద్రపాల్
2) బాలగంగాధర్ తిలక్
3) లాలాలజపతిరాయ్
4) అరవింద ఘోష్
50. హైదరాబాద్ కంటింజెంట్ సైన్యాన్ని ఏర్పాటు చేసినవారెవరు?
1) విలియం పామర్ 2) హెన్నీ రస్సెల్
3) హెచ్‌సీ బ్రిగ్స్ 4) కల్నల్ డేవిడ్‌సన్
51. త్యాగశీలి దొడ్డి కొమరయ్య ఏ తేదీన మరణించారు?
1) 1946 జూలై 4
2) 1946 ఆగస్టు 14
3) 1946 సెప్టెంబర్ 16
4) 1946 అక్టోబర్ 4
50. బ్రిటిషర్ల కాలంలో మద్రాస్‌లో కరణంను ఏమని పిలిచేవారు?
1) బనియా 2) తలవరి
3) దుబాసీ 4) కనకపిళ్లై
51. తెలంగాణ సాయుధ పోరాటం - దాని పాఠాలు రాసిందెవరు?
1) రావి నారాయణరెడ్డి
2) చండ్ర రాజేశ్వరరావు
3) పుచ్చలపల్లి సుందరయ్య
4) తరిమెల నాగిరెడ్డి
52. జనగణమన జాతీయగీతాన్ని ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశంలో తొలిసారి ఆలపించారు?
1) 1911 కలకత్తా 2) 1916 లక్నో
3) 1917- కలకత్తా 4) 1920 నాగ్‌పూర్
53. తెలంగాణ కాలాపానీ అని పిలిచే జైలు ఏది?
1) వరంగల్ జైలు
2) మామునూర్ జైలు
3) నిజామాబాద్ జైలు
4) చంచల్‌గూడ జైలు
54. హైదరాబాద్‌లో విక్టోరియా మెమోరియల్ అనాథాశ్రమాన్ని ఎవరు స్థాపించారు?
1) మీర్ మహబూబ్ అలీఖాన్
2) సికిందర్ జా
3) మీర్ ఉస్మాన్ అలీఖాన్
4) అఫ్జల్ ఉద్దౌలా
55. ప్రాచీన కట్టడాల సంరక్షణ చట్టాన్ని కర్జన్ కాలంలో ఏ సంవత్సరంలో చేశారు?
1) 1901 2) 1902
3) 1903 4) 1904

సమాధానాలు

1) 2; 2) 3; 3) 4; 4)2; 5)1;
6) 2; 7) 3; 8) 3; 9) 4; 10) 3;
11) 1; 12)1; 13) 4; 14) 2; 15) 1;
16) 3; 17) 3; 18) 2; 19) 4; 20)4;
21) 3; 22) 2; 23) 3; 24) 2; 25) 3;
26) 4; 27) 1; 28) 4; 29)2 ; 30) 4;
31) 2; 32) 2; 33) 1; 34) 1; 35) 4;
36) 2; 37) 4; 38) 1; 39) 3; 40)4;
41) 2; 42) 4; 43) 3; 44) 1; 45)1;
46) 4; 47) 3; 48) 2; 49)1; 50) 4;
51) 3; 52) 1; 53) 2; 54)1; 55)4.

The synonym of unstinted is

MODEL QUESTIONS

Directions (Q.No. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake/ error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. The World Book Fair (1)/ to be held from January 6 to 14 (2)/ here is having (3)/ a dominant green theme. (4)/ No error (5)

2. Public Works Department officials (1)/ stepped up the discharge from the dam (2)/ to recharge groundwater table, (3)/ improve water supply and meet irrigation need. (4)/ No error (5)

3. A three-judge Bench of Supreme Court on Friday dismissed a petition (1)/ for "one nation, one education board" (2)/ to end disparity in knowledge dissemination (3)/ during the formative years of a child. (4)/ No error (5)

4. While the government is moving ahead(1)/ to implementing mandatory hallmarking of gold, (2)/ which is likely to impart transparency to the jewellery sector, (3)/ several in the trade are resisting its execution.(4)/ No error (5)

5. Drinking water pipes made of stainless steel for transporting water (1)/ are not only after filtration good for health (2)/ but also stop leakage of potable water, (3)/ a precious commodity today. (4)/ No error (5)

Directions (Q.No. 6-10): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) People who believe in good luck are more optimistic, more satisfied with their lives, and have better moods.

B) Some encourage the belief in luck as a false idea, but which may produce positive thinking, and alter one's responses for the better.

C) In personality psychology, people reliably differ from each other depending on four key aspects: beliefs in luck, rejection of luck, being lucky, and being unlucky.

D) If "good" and "bad" events occur at random to everyone, believers in good luck will experience a net gain in their fortunes, and vice versa for believers in bad luck. Thus, a belief in good luck may actually be an adaptive meme.

E) According to this theory, one who ascribes their travails to "bad luck" will be found upon close examination to be living risky lifestyles.

F) Others feel a belief in luck has more to do with a locus of control for events in one's life, and the subsequent escape from personal responsibility.

6. What is the SECOND sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

7. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) E

8. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

9. What is the FIFTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

10. What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

Directions (Q.No. 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. Their bantering talk seemed ____, but in fact it masked an underlying ____.
1) hostile, antipathy
2) amicable, antagonism
3) jovial, assumptions
4) exasperating, frustrations
5) friendly, geniality

12. Iodine deficiency is ____ in these remote mountain regions; however, it is no longer ____ in the lowlands where iodized salt is available.
1) recorded, unusual
2) rare, sporadic
3) eradicated, common
4) endemic, prevalent
5) diagnosed, controlled

13. A sudden combustion broke ___ at the repository and forced the labourers to ____ the premises.
1) down, empty 2) out, evacuate
3) up, send 4) into, remove
5) even, vacate

14. The mission of cleaning up the Ganga will remain____ without first cleaning the Yamuna - the biggest ____of pollutants into the Ganga.
1) intact, provider
2) integral, supplier
3) vital, dealer
4) incomplete, contributor
5) prominent, trader

15. The Dutch environment is ___ for start-ups and the country ___ companies from all over the world.
1) conducive, attracts
2) favourable, resists
3) hopeful, denounces
4) hostile, draws
5) intimidating, magnetizes



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
జనరల్ ఇంగ్లీష్

Directions (Q.No. 16-20) Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

The idea of holding the World Telugu Conference was first mooted during Sri P. V. Narasimha Rao's chief ministership. But the efforts could not succeed because of two movements. Afterwards Sri Jalagam Vengal Rao's ministry came into power. The government decided to hold the All India Telugu cultural conference to achieve the desired cultural unity. The All India Telugu cultural conference was held for a period of one week after the Ugadi Festival in 1974. Taking into account the enthusiasm that was manifest during the conference, it was decided to hold the First World Telugu Conference during the Ugadi Festival of 1975. Immediately the reception committee and various sub-committees were constituted and the work had been started in right earnest in the month of July 1974. Officials and non-officials, the ruling party and the opposition parties extended their **unstinted** cooperation in organizing the conference. The office of the reception committee started functioning under the guidance of the General Secretary in the Ravindra Bharathi auditorium in July 1974 itself. The Reception Committee was registered under Societies Registration Act. It was also decided to hold programmes like the following: processions, seminars, symposia, felicitations, cultural programmes, book publication, special postal stamp release, Telugus through the ages exhibition. Various sub-committees were asked to look after the planning and execution of these programmes. The expenditure was expected to be Rs. 30 lakhs. The state government released a special grant of Rs. 10 lakhs. It was decided to collect the rest of the money through advertisements, donations and cultural programmes by cine artistes. The government constituted the reception committees, the executive committee, 25 sub-committees and one coordination committee. To get the cooperation of Telugus in other states regional committees were also constituted. These regional committees were of great help in selecting the delegates to the conference, in organizing cultural programmes in those areas and in publishing souvenirs. The year 1975 was declared as the "Telugu Cultural Year" by the state government. Cultural festivals were conducted colourfully and enthusiastically at different places with the assistance of the Academies in the state to **arouse** enthusiasm among the people towards the ensuing First World Telugu Conference. The State Government had issued orders to sing the song "Ma Telugu Talliki Malle Poodanda" composed by Sri Sankarambadi Sundaracharlyulu, compulsorily, after "Vande Mataram" at all the public meetings from November 1. The publicity wing of the conference had published a number of articles for introducing the aims of the conference and the efforts being made for the success of the event. In this connection eight issues of "Telugu Vani", a renowned publication, were released once in ten days. Special supplements were brought out by many journals during the conference.

16. Which of the statements is true as per the passage?
a) The government decided to hold the All India Telugu cultural conference in order to reduce the differences.
b) The All India Telugu cultural conference was held for a period of one week preceding the Telugu New Year.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

17. Identify the wrong statement.
1) The First World Telugu Conference was held after the Ugadi Festival in 1974.
2) Regional committees were of great help in selecting the delegates to the conference.
3) There was great cooperation between the ruling party and the opposition parties in organizing the conference.
4) The government set up several committees to organize the event.
5) Sub-committees were assigned the task of planning and execution of programmes.

18. Which of the statements is true as per the passage?
a) The state government had issued orders to sing Vande Mataram at all the public meetings from November 1, composed by Sri Sankarambadi Sundaracharlyulu.
b) Singing of 'Ma Telugu Talliki Malle Poodanda' at all the public meetings from November 1 was made obligatory.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

19. The synonym of unstinted is:
1) Uncommitted
2) Apathetic 3) Casual
4) Generous 5) Lethargic

20. The antonym of arouse is:
1) Dampen 2) Awaken
3) Stimulate 4) Produce
5) Stir

Directions: (Q.No.21-23) Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

21. This act was a signal to his victim's friends that he was someone to be reckon with.
1) reckoned with 2) reckon at
3) reckon for 4) reckoned too
5) No correction required

22. The language of Darwin was intelligible to experts and non-expert like.
1) to expert and non-experts likewise
2) to experts and non-experts like
3) to experts and non-experts alike
4) for expert and non-experts likely
5) No correction required

23. German leaders denounced the attacks and pleaded for tolerance.
1) denouncing the attacks and pleaded for tolerance
2) denounced the attacks and pleading by tolerance
3) denounced the attacks and pleads for tolerance
4) denounces the attacks and pleaded to tolerance
5) No correction required

KEY

1) 3	2) 4	3) 1	4) 2	5) 2
6) 5	7) 5	8) 3	9) 1	10) 4
11) 2	12) 5	13) 2	14) 4	15) 1
16) 4	17) 1	18) 2	19) 4	20) 1
21) 1	22) 3	23) 5		

అందరూ బాగుండాలి

● ఎంపీ గోకరాజు గంగరాజు



ఆకివీడు, మనం న్యూస్: కొత్త సంవత్సరం ప్రజలు అందరూ బాగుండాలని అందరూ సుఖసంతోషాలతో మెలగాలని నర్సాపురం పార్లమెంటు సభ్యులు గోకరాజు గంగరాజు అన్నారు. సోమవారం ఆయన క్యాంపు కార్యాలయం వద్ద పెద్దసంఖ్యలో నాయకులు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి గంగరాజు మాట్లాడుతూ నరేంద్రమోది పేద, మధ్య తరగతి ప్రజల అభ్యున్నతి కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. చిన్న వయస్సు నుండి పెద్ద వయసు వారు వరకు, అన్ని వర్గాలకు కావాల్సిన పథకాలను సద్వినియోగం చేసుకోవలన్నారు. త్రిఫల్ తలాక్‌ను నిషేదించడం ముస్లిం వర్గాలు సైతం బిజెపి వెంట వస్తున్నాయన్నారు. ఎంపిని కలిసిన వారిలో గోకరాజు రామరాజు, నేరెళ్ళ పెదబాబు, షేక్ సుభానీ, వాడపల్లి రాంబాబు, పెద్దసంఖ్యలో నాయకులు అధికారులు వున్నారు.

మంత్రి పితానికి న్యూ ఇయిర్ శుభాకాంక్షల వెల్లువ



పెనుగొండ, జనవరి1, మనం న్యూస్: కొత్త సంవత్సరం రాకతో రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖా మాత్యులు పితాని సత్యనారాయణకు స్వయంగా శుభాకాంక్షలు తెలుపుటకు జిల్లాలో ఆయన అభిమానులు, కార్యకర్తలు, జిల్లా అధికారులు ఆయన స్వగ్రామం కొమ్ముచిక్కాల తరలి వెళ్లడంతో జన సందోహంతో ఆ గ్రామం పులకరించిపోయింది. అభిమానులు ఆయనను పూలమాలు, బొక్కేలుతో ముంచెత్తారు. పెనుగొండ మండలం నుండి కార్యకర్తలు అధిక సంఖ్యలో వెళ్లి శుభాంకాక్షలు తెలిపినవారిలో జెడ్‌పీటీసి రొంగల రవికుమార్, మండల పార్టీ అధ్యక్షుడు వెలిచేటి బాబూరాజేంద్ర ప్రసాద్, ఇంకా చీకట్ల భారతీదేవి, సిద్ధాంతం గ్రామ సర్పంచ్ బిరుదుగంటి రత్నరాజు, పార్టీ అధ్యక్షుడు ఉండవల్లి సత్యనారాయణ, పిహెచ్‌సీ ఛైర్మన్ కేతా సత్తిబాబు, ఇలపర్రు సొసైటీ ప్రెసిడెంట్ పాతపాటి రామరాజు, కట్టా చిన్నశ్రీను, చింతపల్లి జేమ్స్, కవురు శ్రీరామ్మూరి, శీలం శ్రీను, ర్యాలి సాయిబాబు, కుక్కల రామకృష్ణ, కడలి సత్యనారాయణ, వెలగల రవీంద్ర, కొప్పిశెట్టి అప్పారావు, వెన్నపు వెంకటేశ్వరరావు, చిట్టూరి విజయ్, ర్యాలి శంకరం, మాకా బాస్కరరావు, ఇలపర్రు పార్టీ అధ్యక్షుడు రుద్రరాజు శ్రీనురాజు ఇంకా పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఎన్ని అడ్డంకులు వచ్చినా సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తాం

● ఎంపీ మాగంటి బాబు

మనం ఏలూరు సిటీ : ఎన్ని అడ్డంకులు వచ్చినా సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తామని రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాంతరంగా అమలుచేస్తూ మరోప్రక్క నీటిప్రాజెక్టులు నిర్మాణాలు పూర్తి చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని ఏలూరు పార్లమెంటు సభ్యులు మాగంటి వెంకటేశ్వరరావు (బాబు) చెప్పారు. సోమవారం స్థానిక ఎంపి కార్యాలయంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు జిల్లా నలుమూలల నుండి వచ్చిన పలువురు అధికారులు, ప్రజలు, రైతులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో యంపి మాగంటి వెంకటేశ్వరరావు, మాగంటి పద్మవల్లీ దంపతులు కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు రైతు ఋణమాఫీతో రైతులకు



ఎంతోమేలు జరిగిందన్నారు. రాష్ట్రం ఆర్థిక లోటులో ఉన్నప్పటికీ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఎటువంటి లోటు లేకుండా రాష్ట్రాభివృద్ధిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరుగులు పెట్టిస్తున్నారన్నారు. దీనికి నిదర్శనమే గత మూడు సంవత్సరాలుగా వృద్ధిరేటులో దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నామన్నారు. మరీముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాల పూర్తి చేసేందుకు అత్యధిక ప్రాధాన్యతనివ్వడం జరుగుతున్నదన్నారు. దీనికి ఉదాహరణగా పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని చెప్పుకోవచ్చునన్నారు. పోలవరం ప్రాజెక్టు ద్వారా 2019 నాటికి గ్రావిటీ ద్వారా సాగునీరు అందిచాలనే చిత్తశుద్ధితో సియం చంద్రబాబునాయుడు నిరంతర కృషి చేస్తున్నారన్నారు. జిల్లాలో పోలవరం ప్రాజెక్టుతో పాటు పశ్చిమ, కృష్ణాజిల్లాల రైతాంగానికి ఎంతో మేలు చేకూర్చే చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని కూడా అత్యంత వేగవంతగా పూర్తి చేయాలనే తలంపుతో ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని దీనికి అనుగుణంగానే పోలవరం ప్రాజెక్టు పనులు చురుకుగా సాగేందుకు అవసరమైన అన్నీ చర్యలూ తీసుకోవడం జరిగిందని ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రాజెక్టును పూర్తి చేసి తీరతామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా అధ్యక్షులు మాగంటి రాంజీ దంపతులు పాల్గొన్నారు.

సిఆర్‌సిలో అంబరాన్నంటిన 2017 సంవత్సర ముగింపు వేడుకలు

రావులపాలెం, మనం న్యూస్ : సమాజసేవలో తనదైన శైలిలో పలు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న రావులపాలెం కాస్మోపాలిటన్ రిక్రియేషన్ క్లబ్‌లో 2017 సంవత్సరపు ముగింపు వేడుకలును క్లబ్ సభ్యులు కుటుంబసమేతంగా హాజరయ్యి కనులవిందుగా జరుపుకున్నారు. ఆదివారం సిఆర్‌సి ఫంక్షన్ హాల్‌లో సిఆర్‌సి అధ్యక్ష కార్యదర్శులు మల్లిడి కనికిరెడ్డి, కర్రి అశోక్‌రెడ్డి లు 2017సంవత్సరపు ముగింపువేడుకలును నిర్వహించగా ముఖ్యఅతిధిగా పాల్గొన్న కొత్తపేట నియోజకవర్గ శాసనసభ్యులు చిర్లజగ్గిరెడ్డి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగ్గిరెడ్డి మాట్లాడుతూ సిఆర్‌సి ఆధ్వర్యంలో ఆహ్లాదకర వాతావరణంలో సభ్యులు కుటుంబ సమేతంగాహాజరయ్యి పాతసంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతనసంవత్సర స్వాగత సంబరాలు జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. కనుల విందుగా జరిగిన ఈ కార్యక్రమంలో పలు నృత్యరూపకాలు, సినీగాయ కులతో సంగీత విభాగరి, మ్యాజిక్‌షో తదితర కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అర్ధరాత్రి 12గంటల సమయంలో పాతసంవత్స రానికి వీడ్కోలు పలుకుతూ నూతనసంవత్సరానికి స్వాగతం పలుకుతూ సిఆర్‌సి రూపశల్పి డా।।గొలూగూరి వెంకటరెడ్డి, సంస్థ అధ్యక్ష కార్యదర్శులు, ఫౌండర్స్ చేతులమీదుగా కేక్‌కట్‌చేసి ఒకరికొకరు నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌సి డైరక్టర్స్ సత్తి రామకృష్ణారెడ్డి, మంతెన రవిరాజు, నల్లమిల్లి వీరరాఘవరెడ్డి, మల్లిడి ఆంజనేయరెడ్డి, కర్రి సుబ్బారెడ్డి,చెక్కలసూరిబాబు, కుడిపూడి శ్రీనివాస్ , సత్తిరెడ్డి, ఎంపిపి కోట చెల్లయ్య, జడ్పీటీసి సాకా ప్రసన్నకుమార్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి కర్రినాగిరెడ్డి,తహశిల్దార్ సిహెచ్. ఉదయభాస్కర్, ఎస్సై సిహెచ్. విద్యాసాగర్, పలువురుప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు శుభాకాంక్షల వెల్లువ







నరసాపురం, మనం న్యూస్ : నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరంలో అందరు సుఖ సంతోషాలతో వుండాలని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రగతి పథం వేపు దుసుకుపోతుందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ సహకారం అందించాలని ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అన్నారు.